VISALAANDHRA, VIJAYAWADA - 4. Phone 376

Regd No. H-208

విశాలాంధ్ర

7-01841

చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రూ. 34 00
ఆరు మాసాలు	15. 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2: 65	2 90

సంపుటి 14 సంచిక 239] విజయవాడ • 16-11-1964 సోమవారం [4 పేజీలు 8 పై.

ఉమ్మడి అణ్వాస్త్ర బలనిర్మాణం యూరప్ భద్రతకునష్టకరం

చైనా జరిపినది దురాక్రమణే

అణుబాంబు పరీక్ష జరపడం కూడా శాంతికి ప్రమాదకరమేనన్నశ్రీ నంబూద్రిపాద్ వివరణ

తిరువనంతపురం, నవంబర్ 14

'మావో మోహన్ రేఖను అతిక్రమించడం ద్వారా చైనా దురాక్రమణ జరిపిందనే నా శీర్షిక' అంటూ పోటీపార్టీ నాయకుడు శ్రీ ఇ ఎమ్. ఎస్ నంబూద్రిపాద్ నేడిక్కడ జరిపిన ఒక పత్రికా గోష్ఠిలో చెప్పుకున్నారు.

'నిర్ధారితమైన సరిహద్దును అతిక్రమించడమే. అర్థంలోనే చైనా దురాక్రమణ జరిపిందని నేను అంటున్నాను,"అని ఆయన ఒకప్రశ్నకు జవాబిచ్చారు.

భారత ప్రభుత్వం చెబుతున్న సరిహద్దునే మీరు ఆమోదిస్తున్నారా అని ఒక విదేశీ పాత్రికేయుడు ప్రశ్నించాడు.

అవును. ఏ దేశ పౌరుడైనాసరే, సహజంగా తన దేశ ప్రభుత్వం నిర్ధారణ చేసిన సరిహద్దునే అంగీకరించి తీరుతాడు. అంతే, భారత చైనాదేశాల మధ్య వివాదాలున్నవి. సరిహద్దుకుసంబంధించిన భారత-చైనా వివాదంలో నేమ నా దేశ ప్రభుత్వాన్నే సమర్థిస్తాను" అని ఆయన జవాబిచ్చారు.

చైనాదురాక్రమణ జరిపిందనే అంశంపైనా సరిహద్దు సమస్యపైనా భారత కమ్యూనిస్టు పార్టీకి పోటీపార్టీకి మధ్య ఏమైనా విభేదం వుందా అని మరో విలేకరి ప్రశ్నించాడు.

"దేశరక్షణ ఇత్యాది సమస్యలపై ఎలాంటి భేదాభిప్రాయం లేదని శ్రీ డాంగే స్వయంగా చెప్పివున్నారు. గత నవంబరులో దాపిన ఒక పొలిట్ బ్యూరో పత్రంలో దురాక్రమణ నుండి దేశరక్షణ విషయంలో జాతీయసమితిలో పూర్తి ఏకీభావం వుందని ఆయన రాశాడు' అంటూ శ్రీనంబూద్రిపాద్ ఉదహరించాడు.

చైనా అణ్వాస్త్రాన్నితయారు చేసుకోవడం ఆగ్నేయాసియాకు ప్రమాదంకాదా అని మరో విలేకరి ప్రశ్నించారు.

"తాకాగానే కొత్త రాజ్యమైనా అణ్వాస్త్రాన్ని సంపాదించడం ప్రమాదకరమే. అణ్వాస్త్రాల ఎత్తయంలో అలాంటి విపత్కర పీఠభూమి విషయంలోనో మాఎడం సాధ్యం కాదు. ఆగ్నేయాసియా యావత్తు నూ, చైనా ఆక్రమింపరగోరితే అందుకు అణ్వాస్త్రాల అవసరమేమీ లేదు. అంతకంటే బలీయమైన శత్రువులకోసం వాడవాటిని అట్టిపెట్టుకోవచ్చు" అన్నాడు.

ఆగ్నేయాసియా దేశాలు సైనికరీత్యా ఎంత బలహీనంగా వున్నవి కే, ఒక పెద్ద రాజ్యం సాధారణ ఆయుధశక్తితోనే వాటిని జయించ తన్నారు.

తృశ్చేవ్ పదవీ విరమణ వలితంగా భారత, కష్మీర సంబంధాలలో మార్పులేమైనా సంభవముకుంటున్నారా? అనే మరో ప్రశ్నకు జవాబుగా 'అలాంటి సూచనలేమీ లేవ'ని ఆయన అన్నాడు.

కేరళ ఎన్నికలు

"కేరళలో ఐక్యసంఘటన ఏర్పాటయింది. ఉమ్మడి ప్రణాళికను ఆమోదించాము. అయితే అంశా ఆచరిష్యత్ అంశాలున్నవి. వివిధ పార్టీల మధ్య సీట్ల కేటాయింపు సమస్య వుంది. పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో అయా పార్టీల ఐక్యాలాలత అనుగుణంగా సీట్ల కేటాయింపు జరగాలని హృదయంగా అంగీకారానికి వచ్చాం" అని ఆయన కేరళ ఎన్నికల వ్యవహారాన్ని ప్రస్తావించి చెప్పారు.

"కాంగ్రెసును తిరుగులేని విధంగా ఓడించడమే మా పార్టీముందున్న ప్రముఖ రాజకీయ కర్తవ్యం. మిగతా విషయాలన్నీ అందుకు దోహదకారిగా వుండవలసిన రెండవ శ్రేణి అంశాలే.

"కాంగ్రెస్‌ను ఓడించేందుకు 'డాంగేవర్గాన్ని మరికొంతకాలం జీవించనివ్వడానికి మాకు అత్యంతరంలేదు" అని ఆయన అన్నాడు.

ముస్లిం లీగ్

"మాపార్టీకి ముస్లింలీగ్‌తో ఎలాంటి పొత్తు లేదు. ముస్లింలీగ్ బలవర్చే ఇండిపెండెంట్ అభ్యర్థులెవరయినా దొరికితే, అలాంటివారిని బలపర్చడం పెద్దపాపమని మా పార్టీ అనుకోవడంలేదు

తమ పార్టీని పమర్థిస్తూ చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రచురించినట్లు చెప్పబడుతున్న కరపత్రం పొత్తిగా అసలకవలేని వ్యక్తులు చేసిన ఫోర్జరీ అని ఆయన చెప్పారు

పోటీపార్టీయే వీసరైన కమ్యూనిస్టుపార్టీ అని ఏ విధక కమ్యూనిస్టుపార్టీయైనా గుర్తించిందా అన్నప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ "లేదు, మా వైనుక మెజారిటీ పబ్బుల్నారు కనుక మాదే వీసరైనపార్టీ అని గుర్తించడం జరుగుతుంది.

అటువంటి గుర్తింపుకు మీ పార్టీ ఏమైన ఇలపాలు వున్నవ కే, ఒక పెద్ద రాజ్యం సాధారణ ఆయుధశక్తితోనే వాటిని జయించ తన్నారు.

తృశ్చేవ్ పదవీ విరమణ వలితంగా భారత, కష్మీర సంబంధాలలో మార్పులేమైనా సంభవముకుంటున్నారా? అనే మరో ప్రశ్నకు జవాబుగా 'అలాంటి సూచనలేమీ లేవ'ని ఆయన అన్నాడు.

పార్లమెంటు శీతాకాల సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 14

సోమవారంనాడు పార్లమెంటు శీతాకాలపు సమావేశం ప్రారంభం అవుతుంది ప్రారంభదినాన ఆహార కాశా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శేఖరంలోని ఆహార పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తారు. ఆయన త్రిపురాంధ్ర రం. మద్రాసు, బొ గుళూరులకు వెళ్ళి హడావిడిగా రేపు రాత్రికి ఢిల్లీ చేరుకుంటారు

ఈ సమావేశంలో 16 బిల్లులు ప్రవేశపెట్టబడతాయి. వాటిలో ఆహారధాన్యాల కొరు రేవన్ బిల్లు. దొంగనిల్వల, అధికధరాల వ్యతిరేక ఆర్డినెన్సుస్థానే ప్రవేశపెట్టేబిల్లులున్నాయి

భారత్‌లో ట్రాక్టరు ఫ్యాక్టరీ నిర్మాణానికి రష్యా సంసిద్ధత

మాస్కో, నవంబరు 14

సోవియట్ సహాయంతో, భారత దేశంలో ట్రాక్టరు ప్యాక్టరీని నిర్మించటానికి సోవియట్ సంసిద్ధంగా ఉన్నదని సోవియట్ అధికారులు తెలియచేసినట్లు ప్లానింగ్ మంత్రి శ్రీ వాలిరాంభగత్ నిన్న ఇక్కడ అన్నారు

భారత సోవియట్ ఆర్థిక సహకారాన్ని గురించి సోవియట్ అధికారులతో జరిపిన సంభాషణలు సంతృప్తిని కల్గించాయని ఆయన అన్నారు

భారతదేశానికి పోలెండ్ ట్రాక్టర్లు

వార్సా, నవంబరు 14

పోలెండ్ భారత దేశానికి 3,400 ట్రాక్టర్లు ఎగుమతి చేస్తుందని గత రాత్రి పోలెండ్ వార్తా సంస్థ ప్రకటించింది.

భారత దేశంలో పోలెండ్ ట్రాక్టర్లను వివియోగించి వరీక్షించినపిదప, అవిబాగాపనిచేయగలవని రీలిందని ఆ వార్తాసంస్థపేర్కొన్నది.

పోలెండ్‌నుండి విడిభాగాలు దిగుమతి చేసుకొని, భారతదేశంలో ట్రాక్టర్లను కూర్చుకోవడానికి ఒక భారతీయసంస్థకు లై సెన్సు మంజూరుయిందనికూడా తెలిపింది.

లెబనాన్ మంత్రివర్గం

బీరుట్, నవంబరు 13

లెబనాన్ కాశ్మీరిక మంత్రివర్గం రాజీనామా యిచ్చింది. కొ త్తమంత్రివర్గం ఏర్పాటుకు లెబనాన్ అధ్యక్షుడు పార్లమెంటులోని మెజారిటీ పబ్బులకు ప్రాతినిధ్యం వహించగల మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తున్నారు.

సమితి బాకీల పరిష్కారం

అమెరికన్ వర్గాల సూచన

ఐ రా స. నవంబరు 13

ఐక్యరాజ్యసమితి సైనిక అవ్యుల నిమిత్తం సోవియట్ యూనియన్ ఇవ్వవలసిన బాకీల సమస్యపై అమెరికా రష్యాతో తన సంబంధాలను చెడగొట్టుకో దలచలేదని అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ నేడిక్కడ ప్రకటించాడు.

ఐ రా స కార్యదర్శి యూథాంట్‌తో గంట సేపు సంప్రతించిన పిమ్మట ప్రతికా విలేకరులతో స్టీవెన్‌సన్ ముచ్చటిస్తూ, డిసెంబరు 1న ప్రారంభమయ్యే సమితి జనరల్ అసెంబ్లీలో సోవియట్ యూనియన్‌తో తగువుపడకుండా వట్టుకు పోవచ్చునని అమెరికా ఆశిస్తున్నట్లు ఆయన తెలిపాడు.

ఈ వ్యవహారంలో సమితి ప్రధాన కార్యదర్శికి సంతృప్తి కలిగించే ఏ పరిష్కార మార్గమైనా అమెరికాకు కూడా సంతృప్తికరంగానే ఉంటుందని ఆయన అన్నాడు అయితే దానిని గురించి ఆయన వివరించలేదు.

కాంతి రక్షణకు స్వచ్ఛంద విరాళాన్ని సోవియట్ యూనియన్ ప్రకటిస్తే, ఎందుకు అమెరికా ఆమోదింపగలరని అమెరికన్ వర్గాలవారు అంటున్నారు.

పశ్చిమరాజ్యాలకుసోవియట్ ప్రభుత్వం హెచ్చరిక

మాస్కో, నవంబరు 15

అట్లాంటిక్ కూటమి ఉమ్మడి అణ్వాయుధ పథకాన్ని అమలు జరుప పూనుకుంటే యూరప్ దేశాల జాతీయ ప్రమోజనాలకూ ప్రపంచ శాంతికి భంగకరమని సోవియట్ యూనియన్ నేడు మరొకసారి హెచ్చరించింది

నాటో నమష్టి అణ్వాస్త్ర బలగాన్ని ఏర్పాటు చేసినట్లయితే కమ్యూనిస్టు ప్రపంచం యొక్క భద్రతకోసం ప్రతి క్రియలు తీ సు కో వ లసి వస్తుందని నేడు సోవియట్ యూనియన్ హెచ్చరించింది.

టాస్ వార్తాసంస్థ ప్రకటన ఈ విధంగా వుంది.

"అవసరమైనట్లయితే, సోవియట్ యూనియన్ "తనయొక్క, తన మిత్రరాజ్యాల రక్షణకు అవసరమైన తర్యలు తీసుకొంటుంది "

పశ్చిమజర్మనీలోని కక్షవాదులు అణ్వాయుధాలను తనచేతిలోకి తెసుకొనేటందుకు వేసిన పథకమే నమష్టి అణ్వాస్త్రబలగమని ఆ ప్రకటన వివరించింది. ఆ బలగాన్ని నిర్మించడం వలన ఆదనంగా కలగే బలం ఏమీ వుండదని చెప్పింది.

"పైన్య రంగంలో మిగిలివున్న నిషేధాలనుకూడా పశ్చిమ జర్మనీ తోసిపెయ్యడానికి నన్నాహాలు చేసుకొంటూంది. పోట్సు డాం ఒడంబడికనుగాని, మిత్ర రాజ్యాలమధ్య జరిగిన మరే ఒడంబడికనుగాని దిక్కరించే కొత్త ఒప్పందాలనుగాని, దాదవేసే ఒప్పందాలనుగాని పశ్చిమ జర్మనీ చేసుకోనేహక్కులేదు."

పాశ్చాత్య రాజ్యాలుకూడా ఆ ఒప్పందాలను పాటించవలసిందేనని, ఆ ఒప్పందాలద్వారా సంక్రమించిన హక్కులను సోవియట్ యూనియన్ వదలుకొనదనీ టాస్ ప్రకటన తెలుపుతూంది

"నమష్టి అణ్వాస్త్ర బలగాన్ని నిర్మించినట్లయితే ఇతరే అణ్వాస్త్రాలను వ్యాప్తి కావివ్వరాదనే అంతర్జాతీయ ఒప్పందాన్ని భగ్నపరుస్తుంది, ఆయుధ పోటీని ప్రోత్సహిస్తుంది

అంతేకాదు, ప్రపంచంలో ఉద్రిక్తతలను విలపివుంచేటందుకు ప్రయత్నిస్తున్నవారికి, ప్రస్తుతం వున్న ప్రపంచ పరిస్థితిని బలప్రయోగంతో మార్చరాదుయకొన్నవారికి అణ్వాయుధాలు ఇవ్వడం చిక్కుకాదా "

బ్రిటిష్ విదేశాంగమంత్రి పాట్రిక్ గార్డన్ వాకర్ నమష్టి అణ్వాస్త్రబలగాల నమస్యతో పాటు అనేక విషయాలమీద పశ్చిమ జర్మనీ నాయకులతో చర్చించడానికై దాన్ చేరిన నమయంలో సోవియట్ తాజ్రకటననుచేసింది.

దానిలో యింకాయివివరాలను చెప్పింది "సోవియట్ యూనియన్ విభిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాలు శాంతియుత సహజీవనం చేయాలని పొడుగునా నొక్కిచెప్తూంది. ప్రధాన అంతర్జాతీయ సమస్యలను శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోనేటందుకు దేశాలు సహకరించుకోవాలని చెపుతూంది. అయుధ పోటీని అంతంచేయాలని, కాకెట్, అణు అస్త్రాలను నిషేధించాలని, వాటిని విధ్వంసం చేయాలనీ కోరుతూంది.

"ఉమ్మడి అణ్వాస్త్ర బలగాన్ని నిర్మించడానికి పథకం నాటోకూటమి రాజ్యాలతో పరిచయడు. అది యూరపు మొత్తం భద్రతను నష్టం కలిగిస్తుంది. యూరపు రాజ్యాల జాతీయ ప్రయోజనాలకు అనలు ఆది యూరపుతోనే ఆగదు పూర్తిభంగకరం

"నిరాయుధీకరణకు అది ఆదనపు ఆటంకాలు కలిగిస్తుంది. వానివిఅభిగమింపరంకుక్షమే అవుతుంది. అంతర్జాతీయ పరిస్థితిని మెరుగు పరిచేటందుకూ, ప్రపంచ శాంతి స్థిరపరచే టందుకు చాల దేశాలూ, ప్రభుత్వాలూ కష్టపడి చేస్తున్న కృషిని అది భగ్నపరుస్తుంది.

అణ్వాస్త్రాల వ్యాప్తికి తోడ్పడ రాదనీ ఇస్తున్న అణుబాంబు నిలవరము క్రమంగా నిర్మూలించే తర్యడా తీసుకోవాలి ఇటీవల క్రైరోలో జరిగినతటస్థరాజ్యాలపథనూచించింది.

ఆటువంటి ఒప్పందాలకు నమస్త అణ్వాస్త్ర బలగం ఆటంకం కలిగిస్తుంది. ఏమంటే దాని నిర్మాణమూ, అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధ నత కూడా పరస్పర విరుద్ధాలు'

ఉమ్మడి అణ్వాస్త్ర పథకం అమలుకు అమెరికా, యత్నం

వాషింగ్టన్, నవ 15 14

అవసరమైన అంతర్జాతీయ రాజకీయ నిర్ణయాలను తీసుకొన్న తర్వాత పాశ్చాత్యదేశాల తొలి ఉమ్మడి అణ్వాస్త్ర బలగాన్ని నిర్మించాలనే నిర్ణయాన్ని అమలు జరిపేటందుకు అమెరికా, పశ్చిమ జర్మనీలు నిర్ణయించాయి. పశ్చిమ జర్మనీలో పర్యటిస్తున్న రక్షణ మంత్రి రాబర్ట్‌మాక్‌నమారా, పశ్చిమ జర్మనీ రక్షణ మంత్రి ఫ్రాన్ హెన్సెల్‌లు నేడు అంగీకరించారు.

ఉభయదేశాల రక్షణ మంత్రులు వరుసగా మూడు రోజుల చర్చలు జరిగిన ఫలితంగా ఈ ఒప్పందల కుదిరింది.

రాజకీయ నిర్ణయాలు జరిగేలోపున ఉగయ మంత్రులూ సైనికులను గురించీ, ఉత్పత్తిని గురించీ, ధనం గురించీ, శిక్షణము గురించీ చర్చించారు. సముద్ర ఉపరితల నౌకలతో ఉమ్మడి సైన్య బలగాన్ని బలీయమైన సైనిక శక్తిగానూ, ఐక్యతాపాదకంగానూరూపొందించే పథకాన్ని వారు వరిశీలించారు.

చర్చలు వాయిదా వడ్డాయి. ఈ తీయుత వడ్డతుల ద్వారా సమస్య పరిష్కారంకాగలవనే "ఆశాభవంతో" చర్చలు ముగిశాయని చర్చల్లో పాల్గొన్న ఎర్గాలద్వారా తెలుస్తున్నది.

నాగ్రవజులు ప్రత్యేకదాతి ఆసీ, నాగభూమి ప్రత్యేకరాజ్యమనీ నాగ తిరుగుబాటు నాయకులు తీసుకొన్న వైఖరిలో ఎట్టి మార్పు లేకపోయి నవ్వటికీ, స్వాతంత్ర్య సమస్యపై నాగ ప్రజల రాజ్యాంగ పద్ధతుల ద్వారా నిర్ణయించుకోవడానికి అనుమతించేందుకు కాము సిద్ధంగా వున్నామంటూ రహస్యంగావున్న తిరుగుబాటు నాయకులు ప్రకటించడం ఆశాజనకంగా వుందని అధికార వర్గాలంటున్నాయి.

సమస్య పరిష్కారానికి బలప్రయోగం కూడదనే సూత్రాన్ని భారత ప్రభుత్వ ప్రతినిధులు నాగప్రతినిధులు శాంతివర్చలక్తో జరుగుతున్న సమావేశంలో ప్రకటించారు.

అయితే తిరుగుబాటుదారులు తమ ఆయుధాలను అప్పగించడం, భారత ప్రభుత్వం తన భద్రతా దళాలను ఉపసంహరించడం అనే సమస్యపై ఒప్పందం కుదరలేదు.

సమస్యను రాజకీయంగా పరిష్కరించడానికి జరిగే చర్చలకు ఆయుధాల సమస్య ఒక అంతరాయం కాదని 'శాంతి సమితి' ప్రతినిధి వత్రికలవారికి అన్నారు.

అయితే ఈ నెలాఖరులో తిరిగి చర్చలు ప్రారంభమయినప్పుడు ఆయుధ సమస్య తప్పకుండా తం యెత్తుతుంది.

గుణ దేవియా శాంతి సమావేశంలో చేసిన ప్రసంగాన్ని నాగా తిరుగుబాటుదార్లు ప్రతి నిధులు సరియైన దృష్టితోనే అవగాహన చేసుకొన్నారని శ్రీ ప్రసంగం ప్రతిని రహస్యంగా వున్న తమ నాయకులకు వంపసున్నవారి వారు తెలియజేశారని సమావేశంలో పాల్గొన్నవారు ఒకరుచెప్పారు.

సమస్య పరిష్కారం కాగలదనే తాను ఆశిస్తున్నానని శ్రీ గుణదేవియా నేడు వత్రికల వారితో అన్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ సెనేట్ ఎన్నికలు

శాసనసభ్యులకు సూచన

హైదరాబాద్, నవంబరు 14

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటర్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ఈ దిగువ ప్రకటన చేస్తూంది.

'ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీనుంచి ఉస్మానియా యూనివర్శిటీ సెనేట్‌కు జరుగుతున్న ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ నల్లమల గిరిప్రసాద్ పోటీచేస్తున్నవిషయం ఇదివరకే తెలియవర్చబడింది. ఆ ఎన్నికలలో బ్యాలట్ పేపర్లు ఈనెల 17 వ తేదీన యూనివర్శిటీనుంచి ఎం. ఎల్. ఏ. లకు రిజిస్టరుబిల్డింగ్‌లో వంపబడతాయి.

అయితే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు 10 వ మహాసభ ఈ నెల 18 నుంచి గుంటూరులో జరుగుచున్నందున పార్టీ ఎం.ఎల్.ఏ. లందరూ ఆ మహాసభలో పాల్గొనుటకు గుంటూరు వస్తారు. అందువల్ల వారు తమ ఇంటివద్ద లేవిసమయంలో బ్యాలట్ పేపర్లు వస్తాయి గనుక వారికి వచ్చిన బ్యాలట్ పేపర్లను C/o ఆఫీసు సంపం. కమ్యూనిస్టుపార్టీ మహాసభ, కొ త్త పే ట, గుం టూ రు" అడ్రసునకు రిజిస్టర్డు చేయనట్లుగా ఏర్పాటు చేసుకొనివ స్తే, గుంటూరులో బ్యాలట్ పేపర్లు తీసుకుని అద్భుత మంచే యూనివర్సిటీకి వంప వచ్చును. లేనిచో బ్యాలట్ పేపర్లు సకాలంలో చేరకుం కష్టం. కనుకపై విధంగా చేయవలసిన దిగా మహాసభలో పాల్గొనే ఎం. ఎల్. ఏ ల నందరిని కోరుచున్నాము.

పాలస్తీనా శరణార్థుల సమస్యపై ఐరాస తీర్మానం

ఐ రా స, నవంబరు 13

పాలస్తీనా శరణార్థుల సమస్యపై ఐక్యరాజ్యసమితి రాజకీయ కమిటీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం ప్రకారం పాలస్తీనా శరణార్థులు తమ ఇండ్లకు తిరిగి వెళ్ళడానికి లేదా వారి ఆస్తులకు నష్టపరిహారం పొందడానికి అవకాశం కల్పించాలి.

ఈ తీర్మానాన్ని 56 దేశాలు బలపరచగా, ఇజ్రాయిల్ ఒక్కటే వ్యతిరేకించింది. 38 దేశాలు ఓటింగుకు దూరంగా వుండిపోయాయి.

కాకినాడ రేవు కార్మిక సమ్మె కొనసాగింపు

కాకినాడ, నవంబరు 14

కాకినాడ రేవు కార్మికులు సమ్మె నేడుకూడా కొనసాగుతూవుంది. లేబరు ఇన్‌స్పెక్టరు విన్న జోక్యం కలిగించుకొని సంప్రతింపులుజరిపాడు కాని, మధ్యవర్తి పరిష్కారం విషయ మై నిన్న జరిగిన సంప్రతింపులు భగ్నమయాయి

ఈవేళ సమ్మెదాదులు పోర్టు అధికారి కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరిపారు. ఓడరేవుకు సంబంధించిన మండల ప్రభుత్వాధికారి తో జోక్యంకలిగించుకొని సమస్యా పరిష్కారానికై ప్రయత్నిందాలని కార్మికులు విజ్ఞప్తి చేసారు. "అయితే ఆ మొత్తం సమస్యను వదలి పేస్తామని అనుకోకండి' అని అయన అన్నారు.

డాంగే ఆరోపణ లేఖలు విజమేనా అన్న ప్రశ్నకు, కాంట్రె అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదని ఆయన జవాబిచ్చారు. అయితే దానిపై విచారణమాత్రం జరగానేది తన అభిప్రాయమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కోహిమా చర్చల నత్తనడక

కాంతి చర్చల్లో భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ గుణదేవియా ప్రసంగం

కోహిమా, నవంబరు 14

'నాగాభూమి కాంతి సంభాషణలు నత్తనడకతో బహుసిదానంగా ముందుకు సాగుతున్నాయని చర్చల్లో పాల్గొంటున్న భారత ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు, భారత విదేశాంగశాఖ కార్యదర్శి అయిన శ్రీ వై. డి. గుణదేవియా నేడిక్కడ అన్నారు.

చెదిమలో కాంతి సంభాషణల సంబర్భంలో వాటి ప్రకారం ఈ జిల్లాను "వెనుకబడిన ప్రాంతం"గా ఏర్పరచాడు. అ తరువాత 1985 సంవత్సరంలో క్రింద ఈ ప్రాంతం అస్సాం రాష్ట్రంలోనే "ప్రత్యేక ప్రాంతం" అయింది.

1947 లో భారత దేశానికి స్వతంత్రం వచ్చింది. నాగుబన్న కొండ జిల్లాలు భారత దేశంలో అస్సాంరాష్ట్రంక్రింద భాగమయింది

న్యాయశాస్త్రరీత్యానూ, రాజ్యాంగరీత్యానూ నాగ భూమి అస్సాంనూ ఇస్సాంనూ భారతదేశంలో భాగంగానే వుంటూవచ్చింది. ఈ ప్రాంతాన్ని, ఇందలి ప్రజలను పరిపాలించే అధికారమూ, హక్కు భారత ప్రభుత్వానికి ఉంది.

మనం మనిదాలపై బతకలేము. స్వతంత్ర నాగా ప్రభుత్వం ప్రజలకు ఏదో కొంతచేయాలి, ఎట్టి హక్కు లేదని తమ పోటీ పాలి ప్రకటించారు భారత ప్రభుత్వం వారికేమి చేసింది, నాగ భూమి స్వయంపాలిత రాష్ట్రాధికారమేమిటో, ఈ రాష్ట్ర ప్రభుత్వం నాగా ప్రజలకు ఏమి చేసిందో నేను వివరిస్తాను.

1876 వరకు ఇప్పటి కోహిమా, మొకోక్ జంగ్ జిల్లాలు అస్సాం ఛీఫ్ కమిషనర్ పాలిక్ ప్రాంతంలోనూ అతవువాత అస్సాం రాష్ట్రంలోను భాగంగా వుండేవి.

తరువాత 1919 సంస్కరణలు వచ్చాయి. ఈ సంస్కరణల మధ్య పాగుతున్న

ప్రపంచ మంతటా నవంబరు 14 న బాలల దినోత్సవం

జరపాలని యూనెస్కో డైరెక్టరు సూచన

పారిస్, నవంబరు 14

ప్రపంచ మంతటా, నవంబరు 14 ను బాలల దినోత్సవంగాను, నెహ్రూ దినోత్సవం గాను జరపాలని, ఐ. రా. స. బాలల సంస్థ ఐ రా. స. విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ (యూనెస్కో) కోరుతున్న ది ని నే దిక్కడ యునెస్కో డై రెక్టరు జనరల్ రిని మహ్నో వెల్లడించారు.

భారత దేశ బాల, బాలికలకు పంపించేందుకై నాలుగు చిత్రాలు, మరికొన్ని కళాఖండాలు తమకు అందజేయబడిన సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు

ఈ బహూకరణోత్సవాన్ని భారత బాలల దినోత్సవమూ, నెహ్రూ 75 వ జన్మదినోత్సవమూ భారత దేశంలో జరిగేరోజునే ఏర్పాటు చేశారు.

ఈ రోజు బాలబాలికలు శ్రీ నెహ్రూను భారాలుగా కలుసుకొనే అవకాశ ముండేదనీ ఇది బాలల దినోత్సవంగా పరిగణింపబడినా ఇకముందు నెహ్రూ దినంగా కూడా జరుప బడుతూ వుంటుందనీ డైరెక్టర్ జనరల్ అన్నారు.

చిత్రాలను స్వీకరిస్తూ మహే ఇలా అన్నారు:

"ఈ బహుమతుల్లో ఏడ్లలు గీసిన చిత్రాలు వున్నాయి. అవి ఎంతసామాన్యంగా వున్నప్పటికీ అత్యంత అమూల్యమయినవి. ఎందుకంటే ఆ ఏడ్లల హృదయమంతా వాటిలో ప్రతిబింబిత మవుతుంది

యూనెస్కో సర్వసభ్య మహాసభ ఈ నెల 18 నుంచి గుంటూరులో జరుగుచున్నందున పార్టీ ఎం.ఎల్.ఏ. లందరూ ఆ మహాసభలో పాల్గొనుటకు గుంటూరు వస్తారు. అందువల్ల వారు తమ ఇంటివద్ద లేవిసమయంలో బ్యాలట్ పేపర్లు వస్తాయి గనుక వారికి వచ్చిన బ్యాలట్ పేపర్లను C/o ఆఫీసు సంపం. కమ్యూనిస్టుపార్టీ మహాసభ, కొ త్త పే ట, గుం టూ రు" అడ్రసునకు రిజిస్టర్డు చేయనట్లుగా ఏర్పాటు చేసుకొనివ స్తే, గుంటూరులో బ్యాలట్ పేపర్లు తీసుకుని అద్భుత మంచే యూనివర్సిటీకి వంప వచ్చును. లేనిచో బ్యాలట్ పేపర్లు సకాలంలో చేరకుం కష్టం. కనుకపై విధంగా చేయవలసిన దిగా మహాసభలో పాల్గొనే ఎం. ఎల్. ఏ ల నందరిని కోరుచున్నాము.

భారతదేశమంతటా బాలల దినోత్సవం

చాచా నెహ్రూకు జోహార్లు

హైదరాబాద్, నవంబరు 14

నేటి మధ్యాహ్నం ఇక్కడ ఎట్టినిన్స్ (గ్రౌండ్స్)లో బాల దినోత్సవ సందర్భముగ జరిగిన కార్నివల్‌లో, పేలాది బాల బాలికలు హాజరైయ్యారు.

వీరు స్వర్గీయ 'చాచా' నెహ్రూకు జోహార్లర్పించారు.

రాష్ట్ర విద్యా, శిక్ష సంజీవయ్యగారి అధ్యక్షాన ఏర్పాటు జేయబడిన ఈ కార్నివల్‌కు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ ధానుపిళ్లే అధ్యక్షత వహించారు.

రంగురంగుల దుస్తులను ధరించి ఆంట నగరాలకు చెందిన బాలబాలికలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

నెహ్రూబొమ్మను ముద్దించిన నాజెముడు, తపాలాబిళ్ళలు ఈ వందర్భంలో ఇక్కడ ద్యాంకులు, తపాలా శాఖవారు విరుదలచేశారు.

ఈరోజు ఉదయం పుదూరు ర్ వేల మంది బాలు దాంతి వనానికి ఊరేగింపుగా వెళ్ళి చాచా నెహ్రూ నమాధికి పుష్పాలు నమర్పించి తమ భక్తిశ్రద్ధలను చాటారు.

వేలాది ప్రజలు, బాల బాలికల నమక్షంలో నేడు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి 'శాంతి భవనం' జవహర్ స్మృతి వి వెలిగించారు.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలు, సిద్ధాంతము ప్రచారం చేయటానికి ఈ జవహర్ జ్యోతి ఉద్దేశించబడింది.

అఖిలభారత యువజనకాంగ్రెస్ అధ్యక్షాన ఈ 'జ్యోతి' దేశంలోని నలుమూలలకు తీసుకొని పోబడుతుంది.

ఈ జ్యోతిని వెలిగించిన అనంతరం శ్రీ శాస్త్రి మాట్లాడుతూ, స్వరీయ శ్రీ నెహ్రూ శాంతినందేశాన్ని వ్యాపిస్తేయటంలో భారత దేశం మార్గదర్శకత్వం వహించాలని అన్నారు.

ఈ నందర్భంలో శ్రీ ఎం. సి. భాగ్లా, శ్రీ మొరార్జీదేశాయ్‌లు ప్రసంగిస్తూ నెహ్రూ ఆనంపూర్తిగా వదలివెళ్ళిన ఆర్థిక స్వాతంత్ర్య సాధన లక్ష్యం పరిపూర్తి చేయటానికి యువ తరుడు కృషిచేయాలని అన్నారు.

పాట్నా

నేడిక్కడ నెహ్రూ 75 వ జయంతి నందర్భంగా అనేక సభలలో బాలబాలికల ఉత్సవాలు జరిగాయి.

అలహాబాద్

నెహ్రూ 75 వ జయంతి సందర్భంగా ఈ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో 75 బాలల పొట్లు లతు నేడు ప్రారంభోత్సవం జేయబడి జరిగింది.

కాశ్మీర్ లో

నెహ్రూ 75 వ జన్మదినోత్సవ సందర్భముగా నేడిక్కడ జరిగిన బాల బాలికల ఎన్. సి. సి విన్యాసాలలో కాశ్మీర్ సదర్ - జ - రియాసత్ శ్రీ కరణ్‌సింగ్ వందన స్వీకారం జేశారు.

కలకత్తాలో

నెహ్రూ 75 వ జయంతి సందర్భంగా నేడిక్కడ రాజభవన్ వద్దగల గ్రౌండ్స్‌లో బాలల విన్యాసాలు జరిగాయి

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రసంగిస్తూ నెహ్రూ జీవితం గురించి, ఆయన దేశానికి చేసిన సేవ గురించి బాలలకు వివరించారు.

బొంబాయిలో

నెహ్రూ 75 వ జయంతి సందర్భంగా నేడు బొంబాయిలోని వివిధప్రాంతాలలో అనేక సభలు జరిగాయి.

యునెస్కో కార్యవర్గం శోభాయమానంగా వున్నది

శాంతి మహాసభ జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 14

18 దేశాల ప్రతినిధులు నేడిక్కడ శాంతి మహాసభ సమావేశంలో మాట్లాడుతూ, శాంతి, తటస్థ విదేశాంగ విధానం అనియూ - ఆఫ్రికా ప మీదాడంకోసం పోరాడిన యోధుడుగా నెహ్రూను కొనియాడారు. (ఈ వార్తను నిన్న ప్రచురించాము.)

ఈ సమావేశానికి దివాన్ చమన్‌లాల్ అధ్యక్షత వహించాడు.

నెహ్రూ అమరజీవి, ఆయనకు మృతి లేదు" అని చమన్‌లాల్ అన్నాడు.

గత సంవత్సరం దివంబరులో నెహ్రూ ప్రారంభోత్సవం చేసిన అంతర్జాతీయ సహకార గోష్ఠి మహాసభకు ఒకరకమయిన వునాది వంటిదని చమన్‌లాల్ అన

విశాలాంధ్ర

ప్రపంచశాంతి: అంతర్జాతీయ సహకారం

నేడు ప్రపంచ జనాభాలో సగం మందికి కడుపారా తిండిం చడానికి తగినంత ఆహారం ఉత్పత్తి కావడం లేదు. మానవాళిలో సగం మందికి సంపూర్ణ ఆరోగ్యరక్షణకు అవసరమైన పోషక పదార్థాలు అందుబాటు కావడంలేదు.

శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం ఇదివరకెన్నడూ కనివినీ యెరుగనంతటి మహోన్నతస్థాయిని నేడు అందుకున్నాయి. వీటిని సత్ర మంగా వినియోగించితే మానవాళి అంతటి జీవితావసరాలను సంపూర్ణంగా తీర్చుకోగలుగుతాము అంతే కాదు, ప్రపంచ జనాభాకంతటికి విద్యా విజ్ఞానాలను, వైద్య సౌకర్యాలను కలుగజేయవచ్చు.

అటే ఇందుకు నేడు అత్యంతరం యేమిటి? అనే ప్రశ్న సహజంగానే వస్తుంది.

అభివృద్ధిచెందిన దేశాలు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, సాంకేతికనైపుణ్యాన్ని, ఆర్థిక వనరులను మారణాయుధాల ఉత్పత్తికి, యుద్ధ కృషికి వినియోగించుతున్నాయి. మానవాళి అత్యున్నతికొరకుగాక మారణ హోమం కొరకు సైన్యాలను సమాయత్తం చేసేందుకు ఖర్చు పెడుతున్నాయి.

ఉదాహరణకు 1964 సంలో అగ్రరాజ్యాలన్నీకలిసి యుద్ధ కృషికి 12 వేలకోట్లడాలర్లు-అనగా సుమారు 60 వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నారు. ఈ మొత్తాన్ని శాంతి యుతప్రయోజనాలకు వినియోగించితే యావత్తు మానవాళి అభ్యున్నతిని సాధించవచ్చు.

ఈ సొమ్మును సద్వినియోగం చేస్తే మానవాళికి ఎన్ని సౌకర్యాలను కలిగించవచ్చునో ప్రపంచ శాంతి సమితి అంచనావేసింది.

మూడుగదులున్న గృహవసతిని కోటి కుటుంబాలకు కలుగజేయవచ్చు:

వర్ష సౌకర్యాలు కలిగిన 20 లక్షల భవనాలను నిర్మించవచ్చు:

ఇరవై వేల ట్రాక్టర్లను, రెండేసి వందల పడకలున్న పది వేల ఆస్పత్రులను; కోటి పెలిసిలిన్ సెట్లులను; కోటి బట్టలుకుట్టే యంత్రాలను సమకూర్చవచ్చు.

అగ్రరాజ్యాలన్నీ ఒక్క సంవత్సరంలో యుద్ధసన్నాహాలకు ఖర్చులను మానవ ప్రయోజనాలకు మరల్చితేనే సైన ఉల్లేఖించిన సౌకర్యాలన్నిటినీ కలుగచేయవచ్చు.

ప్రపంచ రాజ్యాలన్నీ యుద్ధ సన్నాహాలను మానివేస్తే, నమగ్ర నిరాయుధీకరణకు అంగీకరించితే, ఆ సొమ్మును మానవాళి అభ్యున్నతికి వినియోగించితే కొలది సంవత్సరాలలోనే ప్రపంచ జనాభా యావత్తు జీవితావసరాలనుతీర్చవచ్చు. ఒకదశాబ్దంలోనే ఐదుగుదేశాలన్నిటినీ పారిశ్రామికంగా అభివృద్ధి చేయవచ్చు ఒక తరంలోనే మానవాళి అంతా సుఖమయమైన జీవితం అనుభవించవచ్చు.

నేడు మానవాళి ముందున్న ఈమహత్తర అవకాశాలకు అడ్డుగా వున్న దేమిటి? ప్రపంచాధిపత్యం కొరకు అణు హైడ్రోజన్ మారణాయుధాలను తయారుచేస్తూ, వాటి నిషేధాన్ని, సమగ్ర నిరాయుధీకరణను వ్యతిరేకిస్తున్న యుద్ధోన్మాద శక్తులే నేడు మానవాళి సుఖమయ భవిష్యత్తుకు ఆటంకంగా వున్నాయి.

ప్రపంచాధిపత్యాన్ని సంపాదించాలని పగటి కలలు గంటున్న కొలది మంది సామ్రాజ్యవాదులు, జాత్యహంకారులు యుద్ధోన్మాదులు మాత్రమే ప్రస్తుత ప్రపంచ శాంతికి దారి తీస్తున్నారు.

అణు మారణాయుధాలతో, ఖండాంతర రాకెట్లతో మూడవ ప్రపంచ సంగ్రామం జరిగితే మానవాళికి మహావినాశమే మిగులుతుంది. మానవ నాగరికత భవిష్యత్తే అగమ్యగోచరం కాగలదని విజ్ఞులు భావించుతున్నారు.

అందుచేతనే మానవాళిశ్రేయస్సును కాంక్షించే వారంతా ప్రపంచ శాంతి రక్షణకు, అణు హైడ్రోజన్ మారణాయుధాల నిషేధం కొరకు, సమగ్ర నిరాయుధీకరణ కొరకు కృషిచేస్తున్నారు. ఈ దృష్టితోనే ప్రపంచ శాంతి సమితి పనిచేస్తున్నది.

ప్రపంచ శాంతి కాముకుల్లో ప్రముఖులైన కీ॥శే॥ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవమైన నవంబరు 14 నేడేన న్యూఢిల్లీ నగరంలో - ప్రపంచ శాంతి, అంతర్జాతీయ సహకార మహాసభ/పారంభమైంది. ఈ సమావేశానికి ప్రపంచంలో అనేక దేశాలనుండి ప్రతినిధులు హాజరవుతున్నారు విజ్ఞానవేత్తలు, కాత్రుజ్ఞులు సాంకేతిక నిపుణులు తదితర ప్రఖ్యాత మానవ శ్రేయోభిలాషులు పాల్గొంటున్నారు.

ఢిల్లీ మహాసభ జయప్రదంగా జరుగుతుందనీ, మానవాళి దివ్యభవిష్యత్తుకు రూపురేఖలు తీర్చిదిద్దగలుగుతుందని ఆశించుతున్నాం. ప్రపంచ శాంతి రక్షణకు అంతర్జాతీయ సహకారానికి అది చూపే వెలుగుబాట. నవ్యభారతజాతికి మార్గదర్శకుడైన నెహ్రూకు చిరస్మరణీయమైన చిహ్నం కాగలదని విశ్వసించుతున్నాం.

కమ్యూనిస్టుపార్టీ ముసాయిదా కార్యక్రమంపై చర్చలు

పశ్చిమ బెంగాల్ పంజాబు రాష్ట్రాలలోని సభ్యులు లేవనెత్తుతున్న సమస్యలు; సూచించే మార్పులు, చేర్పులు

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ సభ్యులతో పార్టీ ముసాయిదాకార్యక్రమంపై చురుగ్గా చర్చలు జరుగుతున్నాయి.

రాష్ట్రంలో ఇరవై చొప్పున్న సభ్యత్వం ఎక్కువకల మిద్నాపూర్, 24 పరగణాలతో సహా అన్ని జిల్లాలలోనూ, కలకత్తానగరంలోనూ ఇలా సమావేశాలు ప్రారంభమయ్యాయి.

కలకత్తాలో పార్టీ సభ్యులు (కాండిడేట్ సభ్యులతో సహా) జనరల్‌బాడీ సమావేశాలు రెండు జరిగాయి. బెంగాల్ మాతృదేశమగల సమావేశంఒకటి; ఈసమావేశంలో శ్రీరవాసీసేన్ ప్రసంగించారు. హిందీ మాతృభాషగా వుండి, ఇతరభాషలు తెలియని పార్టీసభ్యుల సమావేశం రెండవది; ఈ సమావేశంలో ఇంద్రజిత్‌గుప్త ప్రసంగించారు.

అక్టోబరు 31, నవంబరు 1 వ తేదీల్లో కలకత్తా జిల్లా సమితి సభ్యుల విస్తృత సమావేశం జరిగింది. ఇందులో స్థానిక కమిటీ సభ్యులు, కార్యకర్తలుకూ మొత్తంగువారు పాల్గొన్నారు. వందకు పైగా హాజరయిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో సహా అనేకమంది చర్చల్లో పాల్గొన్నారు. ముసాయిదా కార్యక్రమంలోని ప్రధానమైన అంశాలను గురించి సభ్యులు అవగాహన చేసుకొని వాటిపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచుకోవడానికిచర్చలు ఎంతో తోడ్పడ్డాయి.

వివిధస్థాయిలలో ముసాయిదా కార్యక్రమంలోని అంశాలపై చర్చలు జరిపి, సభ్యులు వాటిపై వ్యక్తపరిచేస్తున్న అభిప్రాయా లేమిటో గమనించినప్పుడే పార్టీ మహాసభలో ఒక సృష్టమైన కార్యక్రమం రూపొందుతుంది. పై చర్చలలో లేవనెత్తబడిన ప్రధాన సమస్యలు క్లుప్తంగా ఇవి:

1. జాతీయ విముక్తి ఉద్యమంలోనూ, దేశం స్వతంత్రమైన తరువాతా భారత బూర్జువావర్గం పాత్ర ఏమిటి? స్వాతంత్ర్యం తరువాత బూర్జువావర్గ పాత్రలో గుణాత్మక మైన మార్పేమైనావుందా?

2. బూర్జువావర్గంలో విభజన జరిగిందా? జరిగివుంటే, ఏఏ బూర్జువావర్గంలోని గుత్త పెట్టుబడిదారుల పాత్ర ఏమిటి? మన వ్యూహంలో, పెట్టుబడిదారులను శత్రువులుగా పరిగణించాలా? సైద్ధాంతిక వ్యవస్థలో మార్పులు జరిగాయా?

3. భారత దేశంలో ప్రస్తుత రాజ్యాంగంలో జాతీయ ప్రజాస్వామ్యానికి పైనా వుందా? మాస్కో ప్రకటనలో జాతీయ ప్రజాస్వామ్య లక్షణాలను గురించిన వివరణలో ఆంశాలు ముసాయిదాలో ఎందుకు లేవు?

4. దేశం పెట్టుబడిదారీ విధానేతర పంథా పట్టుకోవడానికి ప్రస్తుత రాజ్యాంగం ఏ విధంగా అడ్డుతగులుతుంది? ఆ అడ్డంకులను తొలగించి జాతీయ ప్రజాస్వామ్యాన్ని సాధించిన తరువాత పెట్టుబడిదారీ విధానేతర పంథా ఆది చేపట్టే కార్యక్రమం ఏమిటి?

5. రాజ్యాంగ యంత్ర నాయకత్వంలో భూ స్వాములకు భాగస్వామ్యం వుందా? ప్రస్తుత రాజ్యాంగ యంత్రాంగానికి, ఆర్థిక వ్యవస్థకు సంబంధం ఏర్పడిందనుకుంటే? అలా ఏర్పడివుంటే ఏ రూపంలో? ఏర్పడక పోతే, దాన్ని కూలదోయాలనే నిశ్చయం మన మెందుకివ్వాలి?

సమావేశంలో ప్రసంగించిన వాడు ఈ అంశాలను గురించి తమ అభిప్రాయాలు వివరించాడు. ముసాయిదాపై విపులమైన చర్చ జరపడానికి చాలా సలహా ఏర్పాట్లు చేసి కొంటున్నాయి:

కలకత్తాలోని బెల్‌గట్‌చియా కాళి క్రింది అంగాలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేశాయి.

1. ముసాయిదా కార్యక్రమ ప్రవేశిక,
2. సైద్ధాంగ సమస్య 3. భారతదేశ విదేశాంగ విధాన, 4. సోషలిజానికి శాంతియుత పరివర్తన, జాతీయ ప్రజా స్వామ్య సంపుటన పెట్టుబడిదారీ విధానేతర అభివృద్ధి వంటి. 5. ప్రస్తుత పరిస్థితి-భారత కమ్యూనిస్టు పార్టీ ముసాయిదా కార్యక్రమము.

అమృతసర్ జిల్లామహాసభలో వెల్లడయిన అభిప్రాయాలు

పంజాబులోని అమృతసర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ మహా సభ నవంబరు 1 న పార్టీ ముసాయిదా కార్యక్రమంపై చర్చలు జరిపింది.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం పోటీ పార్టీ కార్యక్రమం ఏయే అంగాలలో భేదిస్తున్నదనే విషయాన్ని, కార్యక్రమంపై చర్చ ప్రారంభించిన శ్రీ సత్యపాల్‌డాంగ్ తన ప్రసంగంలో నొక్కి చెప్పారు.

ప్రస్తుత రాజ్యాంగ యంత్రంలో గుత్త పెట్టుబడిదారుల పాత్రను, పలుకుబడిని, అదే నిష్పత్తిలో భూస్వాముల పలుకుబడిని, దారి పొరను కమ్యూనిస్టుపార్టీ ముసాయిదా కార్యక్రమం తక్కువ అంచనావేస్తున్నదనే అభిప్రాయాన్ని అవతార్‌సింగ్ తన ప్రసంగంలో వ్యక్తంచేశారు.

పెద్ద పెద్ద తాలిమిల్లు యజమానులు పాక్షికంగా అనుకూలురుగా వున్నందువల్ల లాలిమిల్లు కార్మికులు జాతీయం చేయాలనే కొర్కెనుకూడా మన పార్టీ కార్యక్రమంలో చేర్చాలన్నారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రధాన మంత్రి అయిన తరువాత ప్రభుత్వ విధానంలో మితవాదంపైపుకు మొగ్గునవచ్చిందనే సంగతిని కార్యక్రమం గమనించాలని గురుదిత్‌సింగ్ వాదలా అన్నారు. ఈ విషయాన్ని మహాసభ ఆమోదించింది.

"కార్మికవర్గ ఏకైక నాయకత్వం" (హెజిమొనీ) లేకపోయినప్పటికీ జాతీయ ప్రజాస్వామ్య సంపుటన ఏర్పడే అవకాశముందనీ అయితే అటువంటి సంపుటనకు కార్మికవర్గ "నాయకత్వం (లీడర్‌షిప్)అవసరమని ఆయన అన్నారు ఆయన 'హెజిమొనీ'కి, లీడర్‌షిప్‌కు మధ్య భేదం పుందన్నారు.

కమ్యూనిస్టుపార్టీ లేకనే జాతీయ ప్రజాస్వామ్య సంపుటన ప్రభుత్వం ఏర్పడటానికి అవకాశముందని పార్టీలో కొందరు భావిస్తూ వుండవచ్చుననే అనుమానాలను ఆయన వెలిబుచ్చారు.

విదేశాంగ విధానంలో బలహీనతలు

ప్రధాన శత్రువు ఘోరవాద అభివృద్ధి విరోధకశక్తులనే విషయాన్ని ముసాయిదా కార్యక్రమం నరికినే నొక్కి చెప్పిందని ప్రీతమ్ సింగ్ పర్యానా అభిప్రాయపడ్డారు విదేశాంగ విధాన సమస్యనుగురించి వివరిస్తూ భారత దేశ విదేశాంగ విధానం రెండుదశలు పూర్తి చేసి మూడవదశలో వుందని అన్నారు భారత విదేశాంగ విధానంలోని క్రియాశీల లక్షణాలను ముసాయిదా కార్యక్రమం సమగ్రంగానూ రక్కుగాను వివరించిందనీ, అయితే అందులో వున్న బలహీనతలను, ఈనలాటలను సరిగా వివరించలేదనీ అన్నారు.

ఈ విమర్శకూడా సరిమైనదేనని మహాసభ అంగీకరించింది. ఆయన చెప్పిన మరి రెండు అంగాలివి:

1. జాతీయ ప్రజా స్వామ్య సంపుటన ప్రభుత్వం అమలుజరపవలసిన కార్యక్రమంలో రాష్ట్రాలకు ఇకోధికమైన, సంపూర్ణమైన స్వయం పాలనాధికారం వుండాలనే అంశం ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి వుండరాదు.

2. రాష్ట్రాలలో కానసమండలిని రద్దుమాన్ చేయడం అవసరమే. అయితే పార్లమెంటులో రెండు సభలు, ప్రజా ప్రతినిధుల సభ, రాష్ట్ర ప్రతినిధుల సభ వుండా లన్నారు.

భారతదేశంలోని భూసంబంధాలపైన, భూమి సమస్యపైన ప్రత్యేక పత్రాలు తయారు చేయాలని ప్రతిపాదిస్తూ ఆయన ముగించారు.

మతపార్టీలను అనుసరిస్తూవున్న ప్రజలను జాతీయ ప్రజాస్వామ్య సంపుటనలోనికి ఏలా తీసుకొనిరావడం? ఈ పార్టీలవల్ల జాతీయ ప్రజాస్వామ్య సంపుటన పైన వచ్చే ఏమిటి? అనే సమస్యలను వర్జన్‌సింగ్ లేవనెత్తారు.

స్వాతంత్ర్యం వచ్చిన వెనువెంటనే ప్రభుత్వంవల్ల మోసపరిచిన రాజీ పోరబాటులను గురించి ఈ దశలో ప్రత్యేకాలాప పాత్రను గురించి, ముసాయిదా కార్యక్రమంలోని ప్రధమ భాగంలో తదవలేదనీ, తాజాగా ఒక వైపున మాత్రమే చిత్రిస్తున్నదనీ పుష్ప సింగ్ తన ప్రసంగంలో చెప్పారు. ఈ అభిప్రాయంతో మహాసభ ఏకీభవించింది. ప్రభుత్వంగా అభివృద్ధినిగురించి కార్యక్రమం అవసరమయినదానికి ఎక్కువ కొక్కిచెప్పడం జరిగింది. ఈ సందర్భంలో ఇప్పిన లెక్కలు కొంత అపోహలకు దారితీసే విధంగా వున్నాయనీ అన్నాడు. ఈ అభిప్రాయంకూడా మహాసభ ఆమోదం పొందింది.

రాజ్యాధికారంలో గుత్తపెట్టుబడిదారుల లాగస్వామ్యాన్ని ముసాయిదా కార్యక్రమంలో తక్కువ అంచనా వేశారని పాకాల సింగ్ కూడా అభిప్రాయపడ్డాడు. ఈ అభిప్రాయంతో కూడ మహాసభ ఏకీభవించింది.

కాంగ్రెసులో అభివృద్ధి కాముకులున్నట్లు మాట్లాడటం సరియైనది కాదని గోహల్‌సింగ్ నైదాన్ చాలా గట్టిగా చెప్పారు.

ఈ అభిప్రాయాన్నిగాని కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌లో మొత్తంగా సంపుటన ఏర్పరచాలని వుందని అయిన వెల్లడించిన మరో అభిప్రాయాన్నుకాని ఒక్క ప్రతినిధికూడా బలపరచలేదు

మజ్దూర్-కిసాన్ రాజ్యస్థాపన మన తక్షణ లక్ష్యంగా పార్టీ ప్రకటించాలని కూడ ఆయన అన్నాడు.

ప్రభుత్వంలోను, కాంగ్రెస్‌లోనూ విస్తారంగా వ్యాపించివున్న అవినీతినిగురించి మహాసభ చూపగం వహించినదని శ్రీ మన్‌సింగ్ విమర్శించాడు. ఈ విమర్శలో కొంత నిజముందని మహాసభ అభిప్రాయపడింది.

శేరళలో కమ్యూనిస్టు నాయకత్వ ప్రభుత్వం ఏర్పడటం, దాన్ని కేంద్రప్రభుత్వం రద్దుచేయటం అనే సంగతులే మహాసభ కార్యక్రమంలో తదవలేదనీ, ఇది యాదృచ్ఛికం కాదాదని శ్రీమతి విమలా డాంగ్ విమర్శించారు.

వీరుకాక, శ్రీయుతులు మొహిందర్‌సింగ్, హర్జారాసింగ్, దివాన్‌సింగ్, భగవాన్‌లాల్‌శర్మా, మోహన్‌సింగ్, హిర్సాసింగ్, ఉజ్జగర్‌సింగ్, వీరభాన్ మొదలగువారు తర్చల్లో ప్రసంగించారు.

పోటీపార్టీ కార్యక్రమాలతో పోల్చిచూచి వస్తుతు కమ్యూనిస్టుపార్టీ ముసాయిదా కార్యక్రమంమొత్తం సరియైన వఁఁాలోనేవుందనీ, అయితే దీన్ని సరిచిద్ది మెరుగుపరచడం అవసరమని అమృతసర్‌జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది.

... న్యూఏజ్

అధిక లాభపరులపై చర్యకు ప్రధాని శాస్త్రి తటపటాయింపు

ప్రజాతంత్ర పరిరక్ష మరపరాదని ఉపన్యాసం

న్యూఢిల్లీ, నవంబరు 14

పండిత నెహ్రూ 75 వ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, దేశంలో ఆహారస్థితి కిష్టమైన పరిస్థితిలో వున్నదన్న శంకయం నిరాధారమైనదనీ రాబోయే వది హేను రోజులలోమార్కెట్లులోకి వరిసరుకు విస్తారంగా వస్తుందనీ ప్రధాని శాస్త్రి చెప్పారు.

"ఈ ఏడాది దేశంలో పంట బాగా రాగుంది. దిగుబడి కన్న వది లక్షల టన్నులు ఎక్కువ పంట రాబోతుంది"-అన్నాడు:

అధికలాభాలను ప్రభుత్వం అనుమతించడం కాని అధిక ధరలను తగ్గించేందుకు తీవ్ర చర్యలు తీసుకోవాలనే వారికటి మరచిపోకూడదు. ప్రజా తంత్రంలో బియ్యతృత్వ సద్దతుం సువమోగించలేము. అను రోధానికి శిక్షించడానికి రెండింటికి సమన్వయించే ప్రక్రియ కావాలి.

అణుశక్తిని శాంతి ప్రయోజనాలకే వినియోగించాలనే ప్రభుత్వ విధానాన్ని పునరుద్ఘాటిస్తూ ఇండియా-చైనా అణుయుద్ధానికే తలపడితే రెండు దేశాలూ సర్వనాశనం అవుతాయన్నారు, చైనా అణుబాంబు పరీక్ష చేసిన దుకు కంగారు పడరాదని శాంతమే మనం బెదిరిపోయి, మన ఆర్థిక వనరులను మాయదారి పట్టిస్తే చైనా మన చేత చేయించ దలచిన పనిని మనం చేసినవారం అవుతామన్నారు.

పారిగ్రామికాభివృద్ధి నెలకొనాలంటే, ఉత్పత్తి పెరగాలనీ అంటూ వచ్చే అయిదేళ్ళలో దేశంలో సమ్మె లేకుండడాన్ని తాము కోరుతామన్నారు.

'ప్రభుత్వంతలదుకొంచేఅధికలాభాపహరణ హడలుపుట్టి చేబుల్లు చేయుంది. కావి, మన దేశంలో ప్రజాతంత్రాన్ని రక్షించాలను కొంటున్నాం. అందుచేత అటువంటి కఠిన చర్యలు తీసుకొని ప్రజాతంత్ర భావాలను తుంపెయ్యకుండా జాగ్రత్తతీసుకోవాలి.

"దొంగనిలవదారులమీదా, అతిలాభపరుల మీదా ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను అనేకమంది అనేక విధాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. కొందరు అపోహవల్ల వస్తువులు దాచిపెడుతున్నారు. కొందరు మహాదాయంగా వున్నాయంటున్నారు. కొందరు మాత్రం కావాలని వదంతులు పుట్టిస్తున్నారు. కొందరు వ్యాపారులు, పరిశ్రమలవారు, ప్రభుత్వం తమ పట్ల అన్యాయంగా వ్యవహరిస్తున్నదని ఫిర్యాదులు చేస్తున్నారు. వీరిలో కొందరు మహాదాయంగా వున్నాయంటున్నారు.

"కొద్దికాలం క్రితం కొందరు వర్తకులు మామటకూడా వినరని ఆటూ వ్రాశారు. నేను కఠిన చర్యలు తీసుకోబోతున్నానని అల్లాంటి పనిచేయవలదని అన్నారు.

"నేను చాలకాలం వేచిచూశాననే చెప్పారి. అధికలాభాలకు గురిఅయి ప్రజలు బాధపడుతూంటే ప్రభుత్వం చూస్తూ వూరుకోదు."

దొంగ నిలవదారులకూ, అతిలాభపరులకూ వ్యతిరేకంగా ప్రకటించిన ఆర్డినెన్సును అమలు జరిపాలంటూ దాని వలన వని జరగకపోతే ప్రభుత్వ నిర్వహణ లోపమేతప్ప వేరు కాదన్నారు.

"నేడు ప్రభుత్వాధికారులమీద ఎంతో బాధ్యత వుంది. వారి చేతిలో తగినంత అధికారం వుంది. దానిని సమాజ వ్యతిరేక శక్తుల మీద వుపయోగించాలి".

తాము దేశమంతటా గ్రామ, కంప్రోల్ సూ అ.గీకరించినని, అవి అవసరికి ఉన్నాయనీ కాగలవని తమ అభిప్రాయపున్నారు. అయితే ప్రజలను మాడిపోవివ్వం - అంటూ రైతులు తమ పంటను ప్రభుత్వ ధరలకు అమ్మివేయమని పిలుపు యిచ్చారు.

దేశంలో ఆహారపరిస్థితి అదుపులో వున్నట్లుగా శ్రీ శాస్త్రి వర్ణించారు. ప్రతి రోజూ 40 నుండి 50 వరకు రియ్యం వాగనులు శేరళకు తరలించబడుతున్నాయని ఆయన తెలిపారు.

దేశంలో అన్నిచోట్ల వరిపంట కంటే త్వరగా బాగా ఉందని శ్రీ శాస్త్రి అన్నారు.

విజయవాడలో నెహ్రూ జయంతి

విజయవాడ, నవంబరు 14

విజయవాడ శ్రీ విద్యానికేతన్‌లో, నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ యస్. వి. యల్. నరసింహం నెహ్రూ జన్మదినోత్సవ సందర్భమున, జాతీయ పతాకావిష్కరణ కావించాడు, తర్వాత రెండు నిముషములు మౌనపీడన సంస్మరణార్థము మౌనము వహించారు.

విజయవాడ క్లాత్ మర్చంట్స్ ఆసోసియేషన్ హాల్‌లో జూనియర్ హైస్కూల్ నేడు నెహ్రూజీ జయంతి ఉత్సవము. జాతీయపతాక, నెహ్రూజీ చిత్రపటాలవిష్కరణాదులు జరిగాయి.

సంపూర్ణజీవన శ్రీ గ్రంథి లక్ష్మణస్వామి అతిథులకు స్వాగతము చెప్పాడు.

శ్రీ మదుపల్లి చట్టిగారు జాతీయ పతాక ఆవిష్కరింపగా, డాక్టర్ టి. వి. ఎస్. చలపరావు, ఎం. ఎల్. ఏ గారు నెహ్రూజీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

సంక్షిప్తవార్తలు

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఐదవ శాఖను ఆదివారం ఉదయం 10 గంటలకు ఆ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్బారావు ప్రారంభించారు.

విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో నేడు నెహ్రూ జన్మదినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎ. ఎం. ఫెర్నాండెజ్ అధ్యక్షతన సభ జరిగింది. ఆ సభలో ఆంధ్రా విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీ వి. ఎస్. కృష్ణ ప్రసంగించారు.

విజయవాడ శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో నేడు నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది. ఆ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. వి. సుబ్బారావు ప్రసంగించారు.

విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో నేడు నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది. ఆ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎ. ఎం. ఫెర్నాండెజ్ అధ్యక్షతన సభ జరిగింది. ఆ సభలో ఆంధ్రా విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీ వి. ఎస్. కృష్ణ ప్రసంగించారు.

ఒకే భాషా ప్రాంతాలను వేరు చేయరాదు

శ్రీ డాంగే ఉద్ఘాటన

ఎర్నాకులం, నవంబరు 14

ఒకేభాష మాట్లాడే ప్రజలకు చిన్నచిన్న రాగాలనుఇచ్చి ప్రత్యేక అస్తిత్వాన్ని కల్పించటం మందిదికాదని, దానికి కాలదోషం పట్టిందని కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగే వేడిక్కుడ వక్తికాగోషిస్తో మాట్లాడుతూ అన్నారు.

గోవా భవిష్యత్ సమస్యపై తలెత్తిన వివాదంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ డాంగే సమాధానమిస్తూ మహారాష్ట్రలో గోవాను వెంటనే విలీనీకరణ చేయాలన్న రక్షణమంత్రి శ్రీ చవన్ డిమాండ్ సరియైన దేనని చెప్పారు. అదే విధంగా పుదుచ్చేరి ఒక ప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతంగా ఉండటంలో అర్థంలేదని కూడ శ్రీ డాంగేస్పష్టీకరించారు. మద్రాసులో పుదుచ్చేరిని, కేరళలో మాహేను కలపాలని ఆయన అన్నాడు.

కేరళ ఎన్నికలలో కాంగ్రెసుతోగాని లేదా పోటీపార్టీతోగాని సాధారణ ఐక్య సంపుటన ప్రశ్న లేదని అన్నాడు. అయితే కాంగ్రెసును ఓడించేందుకు ఎన్నికలలో సెమీఫైనల్ పీట్లను గెలిచేవిధంలో కనీస అంగీకృత కార్యక్రమం ప్రాతిపదికగా ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకై ఐక్య వామపక్ష సంపుటనతో పోటీ పార్టీనికూడ తేదుకునేందుకు కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగా ఉన్నదని శ్రీ డాంగే తెలియజేశారు.

మాస్కోలోని భారతదేశ రాయబారి కార్యాలయంవారు "ఇండియా" అనే పేరుతో ప్రచురించిందరచుకొన్న త్రైమాస పత్రిక ప్రథమ సంచికను వేడిక్కుడ ఆవిష్కరించారు.

ఈ సంచికలో నెహ్రూ సంస్మరణ వ్యాసాలు, భారతీయుల జీవితంపైన భారత రివల్కిక్ ఆర్థిక సాంఘిక రంగాలలో సాధించిన విజయాలపైన వ్యాసాలు వున్నాయి.

ఈ సందర్భంలో భారత రాయబారి కార్ పీర్చాటుచేసిన విందుకు ఎహెన్‌బర్గ్ మొదలగు సోవియట్ రచయితలు వచ్చారు.

భారత సోవియట్ మైత్రికి కౌల్‌డోస్ట్ ప్రతిపాదినూ ఇలా అన్నాడు.

"భారత్ సోవియట్ దేశాలమధ్య, ఉభయ దేశ ప్రజలమధ్యగల ఈమైత్రి శాశ్వతమైనది. ఎందుకంటే అది దృఢమైన పునాదులపై నెలకొని వుంది. అది ఎవరికి వ్యతిరేకంగా వుద్దేశించింది కాదు."

త్రైమాస పత్రికకట్ల సోవియెట్ రచయితలు బాలా ఆసక్తి కనపరచారు. నేడు మాస్కోలో వీవిమోచన్‌స్ను నెహ్రూ జీవితచరిత్రను చిత్రించే సోవియట్ డాక్యుమెంటరీ ఫిల్మును "భారతదేశ ఉత్తమ పుత్రుడు" అనే పేరుతో ప్రదర్శించాయి.

హిందీ సాహిత్య సమ్మేళనం

అలహాబాద్, నవంబరు 14

హిందీ సాహిత్య సమ్మేళనము వ్రయాగ వారి హిందీ పరీక్షలు ఇనివరకు ప్రకటించిన ప్రకారం 24 డిసెంబరు నుండి కాక 28 డిసెంబరు నుండి ప్రారంభింపబడును.

అణ్వాస్త్రం పట్ల భారత్ విముఖతకు ప్రావ్దా హర్షం

మాస్కో, నవంబరు 14

భారతదేశం అణుబాంబును తయారుచేయాలనే డిమాండ్‌ను గుంటూరు ఎ. ఐ. సి. సి. సమావేశం త్రోసిపుచ్చినందుకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' హర్షాన్ని తెలిపింది. ఆదేవిధంగా తటస్థవిధానం నుండి, స్వతంత్రాభివృద్ధి నుండి భారతదేశాన్ని మళ్ళించాలనే ప్రయత్నం చేసేవారికి, గుంటూరు సమావేశం శాంతియుత సహజీవన విధానాన్ని తగిన గుణగణాలతో ప్రస్ఫుటపరిచిందని ప్రావ్దా పేర్కొన్నది.

అయితే పాలకపార్టీలో అభివృద్ధి నిరోధక గ్రూపు ఉన్నదని కూడా ప్రావ్దా పేర్కొనగలిగింది. ఢిల్లీ విలేకరి వ్రాసిన వ్యాసాన్ని ప్రావ్దా ప్రచురించింది.

కాంగ్రెసులో ఉన్న అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ద్విగుణీకృతం చేయవలసిన అవసరాన్ని కాంగ్రెసు నాయకత్వానికి భారతదేశంలోని అభివృద్ధి కాముకులు విస్తృతం చేస్తున్నారని కూడా పేర్కొన్నది. కావిపక్షంలో పాలకపార్టీలోని అభివృద్ధివిరోధక గ్రూపు దేశ భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదాన్ని కల్గించవచ్చునని ప్రావ్దా హెచ్చరించింది.

జగ్గయ్యపేట తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహా సభ

జగ్గయ్యపేట, నవంబరు 12

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ జగ్గయ్యపేటలో నవంబరు 7 న జరిగింది. సభకు శ్రీ పురిపాటి పుల్లయ్య (వృద్ధ వాయి)గారు అధ్యక్షత వహించారు. కామ్రేడ్స్ పొట్లిగూటి, భోరే, బెంజమన్ డేవిడ్‌లకు, ప్రధాని నెహ్రూ, అధ్యహంలు, జగ్గయ్యపేట కమ్యూనిస్టు వర్కరు మారేవల్లి జోగుగార లకు శోహారు లర్పించారు.

లింగాల, తక్కెళ్ళపాడు, పాతకేసరవరం గ్రామాలనుండి విచ్చేసిన శ్రీ విల్లలమర్రి వెంకటేశ్వర్లుగారిపై హత్యా ప్రయత్నము గావించిన చిల్లకల్లు గ్రామమునుండి రైతులు కూలీలు ప్రత్యేకంగా తమ గ్రామాలలో మైకులో ప్రచారం చేసుకుంటూ హుషారేంపులో వచ్చి కాసు. పాత వేమవరం నుండి వ్యవసాయ కూలీలు వడిని వచ్చారు. పట్టణములోని వివిధ ప్రాంతములలో ఎర్రజెండాలు యెగర వేశారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పాటిబండ్ల కోదండరామయ్యగారు చైనా అవలంబిస్తున్న ఒంపెత్తు ధోరణిని, పార్టీ కార్యక్రమాన్ని వివరించారు. శ్రీ విల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు పోటీపార్టీ కార్యక్రమములను, వారి రాజకీయ సంకుచిత ధోరణిని తెలిపారు వాల్లాక్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పి.ఎస్.ఆర్.ఆంజనేయులుగారు బ్లాక్ కమిటీ నివేదిక యిస్తూ ప్రజలపై ప

పశ్చిమగోదావరి యన్.జి.ఓ.ల మహాసభ

300 మంది ప్రతినిధుల హాజరు

ఏలూరు, నవంబరు 14

వివిధ తాలూకా, బ్లాక్ కేంద్రాల నుండి వచ్చిన 300 మంది ప్రతినిధులతో పశ్చిమ గోదావరిజిల్లా యన్. జి. ఓ. ల 17 వ వార్షిక మహాసభ గాంధీ జాతీయ విద్యాలయంలో నేడిక్కడ ప్రారంభమయింది

మహాసభ ప్రాంగణమంతా యన్. జి. ఓ. సంఘం కెంజాతో రంగురంగులతో అలంకరించారు.

మోతేవారి సత్రంలో మహాసభ ప్రతినిధుల తక్ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఉదయం 8 గంటలకి ఆసోసియేషన్ పతాకాన్ని శ్రీ ఇ. వి. ఎస్. సుబ్రహ్మణ్యంగారు ఆవిష్కరించారు.

తర్వాత శ్రీ కె. దానిరాజు ఆధ్యక్షతన ప్రతినిధిసభ ప్రారంభమయ్యింది. శ్రీ ఎ. ఆర్. నారాయణరావు కార్యదర్శి నివేదికను ఇచ్చారు.

శ్రీ కె. దానిరాజు మాట్లాడుతూ యన్. జి. ఓ. ల కోర్కెల పట్ల ప్రభుత్వం ఉదాసీన వైఖరిని ప్రదర్శించి వున్నందుకు విసుర్చించారు. మూలవేతనం పెంచే విషయం ఏమయినా, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెంచిన మేరకు కరువు భత్యాన్నయినా పెంచాలని విజ్ఞప్తి చేశారు. తమ కోర్కెల సాధనకు ఉద్యోగులు ఐకమత్య సంపుటితం కావాలని ఉద్బోధించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

వచ్చేసంవత్సరానికి సంఘ కార్యకలాపాల నిర్వహణకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ప్రెసిడెంటీగా శ్రీ కె. భానిరాజు, ఆసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీ ఇ. వి. యస్. సుబ్రహ్మణ్యంగార్లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కుమారి స్వరాజ్యం, మహ్మద్ హబీబుల్లాఖాన్, వి. గంగాధరరావులు ఎన్నికయారు.

కార్యదర్శిగా శ్రీ వి. వసంతరావుగారిని, సహాయ కార్యదర్శులుగా ముగ్గురిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మరో 25 మందిని ఎన్నుకొన్నారు.

సాయంత్రం కళారమణ అండ్ పార్టీవారు 'కాగితకం' నాటిక ప్రదర్శించారు.

రేపుదయం కేసరిబాపిన్‌లో బహిరంగసభ జరుగుతుంది. ఈ సభకు జిల్లా ఆసిస్టెంటు కలెక్టరు శ్రీ కె. అప్పలనరసయ్య అధ్యక్షత వహిస్తారు.

శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ ఎ. వి. రాజారావు సభలో ప్రసంగిస్తారు.

గ్రామాభ్యుదయంలో విద్యార్థుల పాత్ర

శ్రీ శాస్త్రి ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 14

గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితులను బాగు పర్చడానికి, వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి, విరక్షరాస్యతను విర్మూలించడానికి యూనివర్సిటీ విద్యార్థులు సహాయపడవలసిందిగా ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ తలక్‌తోరా గార్డెన్స్‌లో అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలను ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

విద్యార్థులు తమ సెలవు దినాలలో కొంత కాలాన్ని గ్రామాలలో గడపాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

గ్రామీణ ప్రాంతాలలోనూ, నగర వరిసరాలలోను గల విరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా చేయాలని విద్యార్థులకు దీక్ష బూనవలసిందిగా, మన దేశంలోని విరక్షరాస్యతను అయిదేళ్ళలో విర్మూలించవచ్చునని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

గ్రామీణ ప్రాంతాలలోని పరిస్థితులు బాగు పడవలసిన అవసరం, దేశాభ్యుదయంసాధ్యంకాదని, మన దేశార్థిక వ్యవస్థ ఈ రంగం పూర్తిగా వ్యవసాయోత్పత్తి అభివృద్ధిపైన, కర్షకుల జీవనస్థితిగతులు బాగుపడటంపైన ఆధారపడి వున్నదని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

స్వర్ణకారుల ఆందోళనోద్యమం

డిసెంబరు 1న లాంఛనసమ్మె; బంగారు కంట్రోల్ ఆర్డరు రద్దుకు డిమాండు

ఇ దోర్, నవంబరు 13

ప్రభుత్వం బంగారంపై విధించిన కంట్రోలు నిబంధనలవల్ల తమ వృత్తులకు విఘాతం కల్గిన స్వర్ణకారులు ఎదిరక్షలమండికి పైగా 'బంగారు కంట్రోలు ఆర్డరు'ను రద్దు చేయవలసిందిగా డిమాండుచేస్తూ దేశమంతటా ఒకరోజు-డిసెంబరు 1వ తేదీన - సమ్మె జేయనున్నారని భారత స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు శ్రీ శివాని శంకర సోనీ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

డిసెంబరు 1వ తేదీన జరపబోయే ఈ ఒకరోజు లాంఛన సమ్మె డిసెంబరు నెలలో దేశమంతటా స్వర్ణకారుల్ని ప్రారంభించబోయే ఆందోళనోద్యమంలో ఒక భాగమని వీరు తెలిపారు

భారత స్వర్ణకారుల సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశం ఇక్కడ రెండురోజులు జరిగింది. ఈనేళ పూర్తయింది.

డిసెంబరు నెలలో భారత దేశమంతటా స్వర్ణకారులు ఆందోళనోద్యమం ప్రారంభించాలని, ఇంగారు కంట్రోలు ఆర్డరును రద్దుపరచని కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని పార్లమెంటుకు సమర్పించాలని కౌన్సిల్ నిర్ణయించినట్లుకూడా వీరు చెప్పారు.

దేశంలోగల సుమారు 80 లక్షలమంది స్వర్ణకారుల్లో 11 లక్షలమంది తమ సంఘంలో సభ్యులని, సంఘం ప్రారంభించబోయే ఈ ఆందోళన ఉధృతం సందర్భంలో ప్రదర్శనలు పికెటింగులు, సభలు ఏర్పాటు చేయవలసిందిగాను, ఇంగారు కంట్రోలు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రకాశిప్రాయాన్ని సమీకరించవలసిందిగాను దేశంలోగల తమ సంఘ శాఖలకు ఆదేశాలు సంపించటం జరుగుతుందని వీరు తెలియజేశారు.

నల్లధన జనరల్ ఎన్నికల సమయంలో మాజీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఏ నియోజకవర్గం నుండి ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడినసూ ఆయనకి వ్యతిరేకంగా తన అభ్యర్థిని నిలబెట్టుటకు ఇక్కడ సమావేశమైన స్వర్ణకారుల ప్రాంతీయ కౌన్సిల్ నిర్ణయించిందని శ్రీ సోనీ తెలియజేశారు.

పార్లమెంటు ఆాయింట్ సెలెక్ట్ కమిటీ నివేదికలోగల కొన్ని సూచనలపై, ముఖ్యంగా బంగారం కంట్రోలు బిల్లులోని 18 వ సెక్షన్‌కు సూచించిన సవరణలపై కొన్నిట తీవ్రసమస్య లేవి తెలియ జేసిందని చెప్పారు.

వరిసరాలనుబట్టి తెలుస్తున్నది.

దీని-ఇరు 2 వ పోప్‌పాల్ భారతదేశం నచ్చి, 6 న రోమ్‌కు బయలుదేరుతాడు.

బోధనాభాషా సమస్య

న్యూఢిల్లీ, నవంబరు 13

విశ్వవిద్యాలయ తరగతుల్లో బోధనాభాషా సమస్యను అత్యంత ప్రాధాన్యంగల విషయంగా గుర్తించి, పరిశీలించి ప్రభుత్వానికి తాత్కాలిక నివేదికను అందజేయాలని విద్యా మంత్రి శ్రీ దాస్ విద్యాకమిషన్‌నికోరారు.

సోని తెలియజేశారు,

రాబోవు పార్లమెంటు సమావేశాల సమయంలో ఢిల్లీలోని పార్లమెంటు భవనం ఎదుట ఒక పెద్దప్రదర్శన ఏర్పాటు చేయాలని, బంగారు కంట్రోలు ఆర్డరును రద్దుపరచని కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని పార్లమెంటుకు సమర్పించాలని కౌన్సిల్ నిర్ణయించిందని శ్రీ సోనీ తెలియజేశారు.

చౌ-ఎన్-లై స్వదేశాగమనం

పెకింగ్, నవంబరు 14

సోవియట్ నాయకులతో చారిత్రాత్మిక సంభాషణలు జరిపి చైనా ప్రధాని చౌ-ఎన్-లై పెకింగ్ తిరిగివచ్చారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

మాస్కో-టు-గ్. వి షావీ, తదితర ఆ నాయకులు విమానాశ్రయం-లో చౌ-ఎన్-లైకి స్వాగత మిచ్చారు.

చైనాలోని రష్యారాయబారికూడా విమానాశ్రయానికివచ్చారని అధికార్తసంస్థ తెలిపింది.

పాకిస్తాన్ ఎన్నికలలో మరొక వ్యక్తిబలి

ధాకా, నవంబరు 13

తూర్పు పాకిస్తాన్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఎలక్టోరల్ కాలేజీ ప్రతినిధుల ఎన్నికల సందర్భంలో, చిటగాంగ్ జిల్లాలోని సోన్‌కానా గ్రామంలో ఒక పోలింగు కేంద్రంవద్ద కావలి వున్న వాలంటీర్ దళానికి చెందిన అన్సార్ అనే వ్యక్తి చేతిలో విపక్ష ప్రజాదవకాన పేరిన కారణంగా ఎన్న అక్కడ ఒకవ్యక్తి మరణించాడని పాకిస్తాన్ ప్రభుత్వం ఈ రోజు వర్గికరుకు విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఈ అన్సార్ అనే వ్యక్తి ఈ విధంగా ప్రజాదవకాన "తుపాకి" కాల్పటం, ఎన్నికలు ప్రారంభమైన గత మూడు దినాలలో ఇది రెండవపారి.

పోప్ పాల్ తో శాస్త్రి చర్చలు

డిశంబరు 2 వ తేదీన

న్యూఢిల్లీ, నవంబరు 14

"డిసెంబరు 2 వ తేదీన తాను పోప్‌పాల్‌ను బొంబాయిలో కలుసుకుంటానని ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో తెలియచేశారు.

పోప్‌ను కలుసుకున్న తర్వాత ఆదేరోజున తాను లండన్ బయలుదేరుతానని ఆయన అన్నారు.

హిందూ మహాసభలాంటి సంస్థలు, పోప్ భారత సందర్శనను వ్యతిరేకించడం విచారకరమని ఆయన అన్నారు. ఈ విషయంలో దోరజీ బాలా వంటివిచిత్రమైనది. ఓ రిమి లే మిక్ది విదర్శనం" అని ఆయన అన్నారు.

పోప్ కార్యక్రమం

అనుకున్న కాలంకంటే ఎక్కువగానే పోప్‌పాల్ భారతదేశంలో పుంతవచ్చునని నీదుదయం బొంబాయిలో విడుదలచేసిన ప్రకటనలుబట్టి తెలుస్తున్నది.

డిశ-ఇరు 2 వ పోప్‌పాల్ భారతదేశం నచ్చి, 6 న రోమ్‌కు బయలుదేరుతాడు.

ప్రభుత్వ ప్రెస్ భవనానికి శంకుస్థాపన

హైదరాబాద్, నవంబరు 14

ఆంధ్ర ప్రభుత్వ ప్రచురణాలయానికై చంచల్‌గూడాలో నిర్మించబడనున్న భవనానకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడుఉదయం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు పరిశ్రమల మంత్రి శ్రీ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"మన దేశంలో ఖర్చుపెడుతున్న కాగితం లో 15 మూడున్నర పాళ్లే. ఇది ప్రపంచ సగటు ప్రమాణానికన్నా చాల తక్కువ. ముద్రణ పరిశ్రమఅభివృద్ధికి మనదేశంలో ఎంతోఅవకాశ మున్నది. ఈ పరిశ్రమలో సాంకేతికమైన మార్పు లనేకం వచ్చాయి. ప్రభుత్వ ప్రచురణాలయం వీటిని దృష్టిలో పెట్టుకోవాలి."

శ్రీ చెన్నారెడ్డి తన ప్రసంగంలో ఇలా అన్నారు:

తృతీయ ప్రణాళికా కాలం పూర్తిఅయ్యే టప్పటికి ప్రభుత్వ ముద్రణాలయానికి 13 లక్షలు ఖర్చుపుతుంది. మొదటి రెండు ఆంతస్తుల నిర్మాణం పూర్తి చేయడానికి 51 లక్షలు ఖర్చుపుతుంది. ఇది 1969 వ సంవత్సరానికి - అంటే ప్రభుత్వ ప్రచురణాలయం శతవార్షికోత్సవం నాటికి వీటి నిర్మాణం పూర్తిఅపుతుంది. ఈ కొత్త భవన నిర్మాణం పూర్తికాగానే ఇప్పటి భవనమూ, ఇందులో వున్న యంత్రాలలో ఒక భాగమూ వెండర్‌గూడా సెంట్రల్ జైలు ఖైదీలకు అప్పజెప్పుతాయి. ఇక్కడ ముద్రణ పరిశ్రమను జైలు పరిశ్రమగా అభివృద్ధి చేస్తారు.

ప్రభుత్వ ప్రెస్ కార్మికులకు, యజమానులకు మధ్య సహకార వాతావరణం నెలకొని ఉత్పత్తి సమర్థవంతంగా జరుగుతున్నందుకు మంత్రి అభినందనలు తెలియజేశారు.

పారిశ్రామికశాఖ ప్రత్యేకకార్యదర్శి శ్రీ వి. శ్రీ. రావు ప్రభుత్వ స్వాగతం చెప్పగా ప్రభుత్వ ముద్రణాలయానికై నిర్మించే కొత్త భవనానికి కోటిరూపాయలు ఖర్చవుతుందని తెలియజేశారు.

సిండికేట్ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఉద్యోగుల సస్పెన్షన్‌కు నిరసన

విజయవాడ, నవంబరు 14

వీడిక్కేట్ బ్యాంక్ ఉద్యోగులు నేటికి 8 రోజులుగా సమ్మె చేస్తున్నారు. హైద్రాబాద్‌లాల మేనేజిమెంటు ఉద్యోగానుంది సస్పెండు చేసిన 11 మందిని తిరిగి వనిలోకి తీసుకోవాలని దేశమంతటా బ్యాంక్ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు.

అక్టోబర్ 20 వ తేదీన హైదరాబాద్ బాంచ్‌లో పనిచేస్తున్న శ్రీ హెచ్. రాజేశ్ బ్యాంక్ భవనంలోని క్రింది అంతస్తులో వున్న మేనేజరతో కొలిఫోన్‌పై మాట్లాడటమనే స్వల్ప సమస్యతో యీ వివాదం ప్రారంభమైంది. శ్రీ శంకర్‌రావ్‌అనే మరోఉద్యోగి శ్రీ రాజేష్ టెలిఫోన్ వాడరాదంటూ అడ్డగించి అతనిపై చేయిచేసుకున్నారు. ఆ బాధలోని ఉద్యోగ సంఘాధ్యక్షుడు శ్రీ కొండ్రగుంట సుబ్బారావు ఆయన సహోద్యోగులు సమ్మె ప్రారంభించారు.

అంతర్జాతీయ సన్నాహకసభకు పోటిపార్టీప్రతినిధులు

మాస్కోకు పోటిపార్టీ లేఖ

న్యూఢిల్లీ, నవంబరు 14

మాస్కోలో జరుగనున్న అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీల సన్నాహక సమావేశంలో తమ పోటీ పార్టీకే ప్రాతినిధ్యం వుండాలని కాము సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి లేఖ వ్రాయబోతున్నామంటూ శ్రీయతులు మాకినేని బసవపున్నయ్య, పి. రామమూర్తి, హరికిషన్‌సింగ్ సూర్జీత్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

"భారత కమ్యూనిస్టులకు మేము ప్రతినిధులం, అందుకని అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీల సభలో మాకే ప్రాతినిధ్యం వుండగలదని మేము ఆశించడం సహజం" అని వారన్నారు.

మాస్కోఆ మీ ప్రతినిధి వర్గాన్ని పంపు కారా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

'ఇప్పుడొక లేఖ పంపుతాం. ప్రతినిధి వర్గాన్ని పంపే సమస్య కూడా లేకపోలేదు." అని బసవపున్నయ్య, రామమూర్తి గారలు జవాబిచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ, పోటీ పార్టీలు ఐక్య మయ్యే అవకాశం లేనేలేదని వారన్నారు.

నైనా ప్రభుత్వంతో భారత ప్రభుత్వం ప్రత్యక్షంగాసంబంధాలను ఏర్పరచుకొని వంప్ర దింపులు ప్రారంభించటానికై ఆధారాన్ని కను గొనాలని వారన్నారు.

13 రోజుల్లో ఆంధ్ర నుండి 17 వేలటన్నుల బియ్యం తరలింపు

హైదరాబాద్, నవంబరు 14

నవంబరు 1 వ తేదీనుండి 13 వ తేదీలోగా, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ నుండి 17, 204 టన్నుల బియ్యం ఎగుమతయ్యాయని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఇందులో 11, 238 టన్నులు కేరళకు 5, 589 మద్రాసుకు 812 టన్నులు మైసూరుకు వెళ్ళాయని ఆయన చెప్పారు.

పట్నాయక్ సభలో పెద్ద గల్లంతు

ప్రజలపై పోలీసుల స్వైర విహారం

కటక్, నవంబరు 15

నేడిక్కడ మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ప్రసంగించిన ఒక సభలో పెద్ద గల్లంతు జరిగింది.

ఆయన ప్రసంగం మొదలుపెట్టగానే వరి వేదికపై రాళ్ల వర్షం కురినింది.

ఆహువుదిలో శ్రీ పట్నాయక్ ఆనసమూహం లోకి వచ్చివడ్డాడు. ఆయన దుస్తులు పూర్తిగా చిరిగిపోయాయి.

పోలీసులు అక్కడ చేరిన జనాన్ని, విద్యార్థులను వెంబడించి తదుపరూ అనేకసార్లు బాష్ప వాయువు ప్రయోగించారు.

సభ అంతా చెల్లాచెదురై పోయిన తదుపరి మిగిలిన200 మంది శ్రోతల నుద్దేశించి ఆయన ప్రసంగించారు.

ఒరిస్సా విద్యార్థుల ఆరాధక ప్రవర్తన మూది దేశమంతటా విద్యార్థులు విస్తుపోతున్నట్లూ రాష్ట్రప్రభుత్వం చారిపట్ల అంత మెతకదనం ఎందుకుచూపుతూందా అని యితర రాష్ట్రాలలో ఆడుగుతున్నట్లు ఆయన చితించారు.

ఆయన ప్రసంగించుతున్నంతసేపూ, సభకు ఆవల వందగజాల దూరంలో పోలీసులు జనంమీదవరి లాఠీతో బాదుతూనే వున్నారు.

ఈ సభలో పట్నాయక్‌తోపాటు ఉత్కళ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు శ్రీ విజయకుమార్ పజీ కూడా మాట్లాడారు.

10 గంటల సమయంలో శ్రీ పట్నాయక్ పోలీస్ కావలాతో సభాస్థలాన్ని వదలివెళ్ళారు.

విజయవాడలో శ్రీ నెహ్రూ జీవిత చలన చిత్రాల ప్రదర్శన

విజయవాడ, నవంబరు 14

శ్రీ నెహ్రూ 75 వ జన్మదినోత్సవ సందర్భంగా బాల బాలికల చలనచిత్ర నిర్వహణ సంస్థవారు స్థానిక విజయాటాకీస్‌లో సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డాక్టర్ కోకా రాజేశ్వరి అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీవాత్సవ సభను ప్రారంభించారు. సంస్థ ఆధ్యక్షులయిన శ్రీ ఆనంద రామ బ్రహ్మం స్వాగతం చెప్పారు. సమావేశానికి సుమారు 8 వేలమంది బాల బాలికలు హాజరైనారు, సభా ప్రారంభానికి ముందు భారతదేశ చిత్రపటం మధ్యలో నెహ్రూ చిత్రాన్ని వుంచి, చుట్టూ భారతదేశ చిత్రపటంలో 75 త్యోతులు వెలిగించారు. హాజరయిన బాల బాలికలందరు నెహ్రూ వటానికి పూలమాలలు అలంకరించి పుష్పాంజలి సమర్పించారు.

అధ్యక్షురాలు డాక్టర్ రాజేశ్వరి తమ తొలి వదుకులలో నెహ్రూ లేకుండా, జరుగుతున్న యీ 75 వ జన్మదినోత్సవం బాలా విచార కర మయినదన్నారు. నెహ్రూ ఆశయాలను బాలబాలికలు నెరవేర్చాలని ఉద్బోధించారు.

అనంతరం సంస్థ కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ నరసయ్యగారు వందన సమర్పణ చేశారు.

విమ్మట బాలబాలికలందరకు నెహ్రూ జీవిత విశేషాలను గూర్చిన బాలచిత్రం ప్రదర్శించారు.

అస్సాంలో కలరా ఉధృతి

వారంరోజులలో 70 మంది మృతి

గౌహతి, నవంబరు 14

అస్సాం రాష్ట్రంలోని బార్పేట సబ్‌డివిజన్‌కు చెందిన 7 గ్రామాలలో గతవారం రోజులుగా కలరా ఉద్భవించి వుంది. ఇప్పటికి 70 మంది మరణించారు. 120 మంది కి యీ వ్యాధి సోకింది.

ఆగ్రామాల పరిస్థితిని స్వయంగా పరిశీలించే టందుకు రాష్ట్ర ఆరోగ్య మంత్రి యిరోజు స్వయంగా వెళ్లారు.

కామరూప్ డిప్యూటి కమిషనర్ యీ ప్రాంతాన్ని "అటు వ్యాధి ప్రాంతం"గా ప్రకటించి అత్యవసర చర్యలు జరిపిస్తున్నారు.

ఏలూరులో హిందీ ఉచిత తరగతులు

రాత్రి పాఠశాలలో ప్రారంభం

ఏలూరు, నవంబరు 14

ఏలూరు రామచంద్రరావుపేటలోని శ్రీ వాసుకి యువజనసంఘం ఆధ్వర్యాన నడవ బడుచున్న రాత్రిపాఠశాలలో హైస్కూలాదాను హిందీ(వచారసభవారి నాగరీలిపి నుండి 4 తరగతి వరకు ఉచితహిందీ తరగతులను సంపంమ 6 నుండి ప్రారంభించడం జరిగింది.

శ్రీ ఈదర వెంకట్రామయ్య మొదలు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ హనుమాన్ పెట్టి రామారావు, హిందీ విశేషన్ ప్రిన్సిపాల్ శ్రీ విన్నింటి సత్యనారాయణగార్లు ఈ సందర్భంలో మాట్లాడుతూ, జాతీయభాష అయిన హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. దాసీ యువజనసంఘ అధ్యక్షుడు శ్రీ దొర కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

యు. పి. లో మున్సిపల్ ఎన్నికలు

కొన్ని ఫలితాలు

లక్నో, నవంబరు 13

ఉత్తర ప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు జరుగుతున్నవి. ఇంతవరకు 1588 స్థానాల ఫలితాలు తెలిశాయి. ఇందులో కాంగ్రెసు 824, జనసంఘానికి 207, సంయుక్త సోషలిస్టుపార్టీకి 148, కమ్యూనిస్టుపార్టీకి 31, రిపబ్లికన్‌లకు 27, స్వతంత్రపార్టీకి 5, ఇండి పెండెంట్లకు 344 స్థానాలు లభించాయి.

ఇప్పటివరకు 68 మున్సిపాలిటీలో అధ్యక్షపదవికి ఎన్నికలు పూర్తి అయాయి. ఇందులో కాంగ్రెసుకు 18, జనసంఘానికి 5, సంయుక్త సోషలిస్టుపార్టీకి 7, కమ్యూనిస్టు పార్టీకి 2, రిపబ్లికన్‌లకు 1, ఇండిపెండెంట్లకు 37 అధ్యక్షపదవులు లభించాయి.

గుంటూపల్లిలో వేటపాలెం ఐదో బావయ్య హిందూ హయ్యర్ సెకండరీ స్కూలు, మాధ్యమిక పాఠశాలగానున్న దశలో రెండు దశాబ్దములు సైగా హెచ్మాస్టరుగా పనిచేసి విరమించి. మృతిచెందిన శ్రీ మల్లాపి శ్రీరామ మూర్తి సానుభూతిసభ జరిగింది.

జపాన్‌లో 27 వేల మంది ప్రదర్శన

అమెరికా అణుజలాంతర్గామి రాకకు నిరసనగా

పెకెటో, నవంబరు 13

అమెరికా అణుజలాంతర్గామి జపాన్ రేవుల్లో ప్రవేశించినందుకు నిరసనగా జపాన్ దేశమంతటా పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు సాగుతున్నాయి. ఇంతవరకు దాదాపు 27 వేలమందికి పైగా ప్రజాస్వీకం ఈ నిరసన ప్రదర్శనలు జరిపినట్లు అంచనా. ఈ నందర్భంలో పార్లమెంటు భవ్యులను కూడా అరెస్టుచేశారు.

టోకియోలో 13 వందల మంది విద్యార్థులు నేడు రెండవ రోజున ప్రదర్శనలు జరిపి పోలీసులతో ఘర్షణ పడ్డారు.

పెకెటో నౌకా స్థావరంవద్ద నాలుగు విరసన ప్రదర్శనలు జరిగాయని వీటిని మూడు సందర్భాలలో అరెస్టు చేశారనీ, వీరిలో పార్లమెంటు భవ్యులుకూడా ఉన్నారని పోలీసులు చెప్పారు.

దాదాపు 11 వందల మంది కమ్యూనిస్టు సోషలిస్టుపార్టీల కార్యకర్తలూ, కార్మిక నాయకులూ పర్యవేక్షణం చేస్తూవచ్చి ఈ నౌకాస్థావరం వద్ద హాజరున్నారు.

జపాన్‌లోని 33 కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు జరపడానికి ఆతివాద పార్టీలు సన్నాహాలు చేశాయి.

మరొక అమెరికా అణుజలాంతర్గామి

మరొక అణుజలాంతర్గామి సోమవారం నాటికి టోకియో సమీపంలోని యొకోసుకా రేవుకు చేరనున్నట్లు జపాన్ జాతీయ వార్తా సంస్థ క్యోడో ప్రకటించింది.

పెకెటో రేవు వద్దనూ, టోకియోలోను, వచ్చిన జపాన్‌లోను గతరాత్రి జరిగిన ప్రదర్శనలలో 87 మంది పోలీసులు గాయపడ్డారు. 60 మంది ప్రదర్శకులను అరెస్టు చేయడం జరిగిందని పోలీసులు చెప్పారు.

40 లక్షల మంది పబ్బులుగాగల కార్మిక సంస్థ, కమ్యూనిస్టుసోషలిస్టు పార్టీలు తదితర ప్రజా సంస్థలు అమెరికా అణు జలాంతర్గాముల రాకను విరసిస్తున్నాయి.

అమలు జరగని హైద్రాబాద్ ఈనాం రద్దు చట్టం

విజయవాడ, నవంబరు 5

ఖమ్మం జిల్లా మధిర తాలూకా రైతు వంశ నాయకులు శ్రీ సూరావధులు తానికి రామయ్యగారిలా ప్రకటిస్తున్నారు:

"హైదరాబాద్ రాష్ట్రంలో శ్రీ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం 1954-55 లో హైదరాబాద్ ఈనాం రద్దు చట్టాన్నిచేసి రాష్ట్ర పతి ఆమోదముద్ర పడనినది. గాని ఈనాం భూములను ప్రభుత్వం స్వాధీనపర్చుకొని దానిపై వచ్చు శిస్తు (రెవిన్యూ)ను ఆనాపటుగా జమాలలో దాఖలుచేస్తూ ఈనాం రైతాంగానికి పట్టాలుగానీ, ఈనాందార్లకు నష్టపరిహారాలు గాని యివ్వకుండా నేటివరకు పెండింగులో పెట్టింది.

దీనికి ప్రధాన కారణం 1956 నవంబరు 1 న ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడుటే. దానితో యీ సమస్యలు దత్తం మరగునవడుట నంభవించింది ఆంధ్ర నాయకులకు తెలంగాణా ఇనాములగురించి సరియైన అవగాహన లేకపోవటం కూడా ఒక కారణమేగ ఆంధ్ర ప్రాంతంలో వున్న ఇనాములకు, తెలంగాణాలోవున్న ఈనాములకు చాలా వ్యత్యాసం వుంది. ఆంధ్రలో ఇనాములన్నీ ఈనాములుగానే ఉండాలని ఆంధ్ర నాయకులు ఈనాములుగానే అమ్మకొనుటకు హక్కు గలిగియుండగా, తెలంగాణాలో అమ్మకొనుటకు హక్కు లేదు. అట్టి భూములు పార్యమైతే స్వంతంగా సేద్యం చేసుకోవటం లేదా రైతాంగానికి శిస్తు, మునపాలకు యిచ్చి కాము వసూలు చేసుకునే శిస్తులో నూటికి 80, 15 లు చొప్పున ప్రభుత్వానికి చెల్లించి. అనుభవించడం జరుగుతుందేమో

ఒక్కొక్క ఇనాందారుడు యకరం లగాయతు వందల యకరాల వరకు వివిధ గ్రామాలలో తమపేర ము.తకట్ వుండి తరతరాలుగా వంశపారం పర్యాయం అనుభవిస్తూ హక్కుగల్గియున్నారు. యీ భూములు దాదాపు రైతాంగం చేతులలోనే వుంటూ ఇనాము దాతకు శేవలం శిస్తు మునాపాలు చెల్లిస్తున్నాడు. గాన ఆట్టి రైతాంగానికి పట్టాచేసి ఇనాందాతకు నష్టపరిహారం చెల్లించాలని హైద్రాబాద్ ఈనాం రద్దు చట్టం పేర్కొన్నది. కాగా ప్రస్తుత చట్టంలో పరిహారసమస్య లేదు.

కాని గత ఇాననసభ సమావేశంలో ఈనాం రద్దు చట్టాన్ని తిరగదోడటంతో రోగర హైదరాబాదు ఈనాందర్లుదుటుంయొక్కురుపులేదు లను పూర్తిగా మార్చివేసింది. ఈ చట్టం ఎందుకు కొరగానిదిగా వుంది. ఎందుకు చేవలయిం దేరుతో నున్న యినాములను రైతుల నుంచి తిరిగి వాపసు తీసుకొని స్వంత స్వాం చేసుకుంటానికి వీలు కలిగించాడు. కాని తక్కిన అనేక రకాలయిన యినాములను రైతు త్వాధీనంలో వున్నవి. అప్పుడు ఇనాందారుడు గతశేమిటీ రైతుల పేర పట్టాచేస్తే తరతరాలుగా వున్న ఇనాము దార్లు మట్టిగొట్టివి మరణించాల్సిందేనా రైతాంగం నుంది భూములను తిరిగి పొందుట ఎంత దుస్తరమో తెలియంది గాదు. రైతుస్వాధీనం వదలుటకుగాని, వదలించుటకుగాని తహసీల్దారు, ఆర్. డి. వోలకు మాత్రమే హక్కు అధికారాలు యిస్తున్నారు. అప్పీళ్ళకు కోర్టు లకు అవకాశంలేదు. ఇటిపూర్తిగా అన్యాయం. న్యాయం కొరకు కొద్దిలకు వెళ్ళే అధికారం వద్దాన్ని సవాలుచేసే అధికారం వ్రతి పౌరునికి వుండాలి. యీవద్దటంలో లేదు. వీరివున్నా డబ్బు పెట్టుకొని ఆనవసరంగా తహసీలు, ఆర్. డి. ఓ. ల ఆఫీసుల పట్టూ తిరగాలి. అయినా ఫలితం మాత్రం శూన్యంగానే వుంటుంది.

తెలంగాణా వాసులకు అవసరమైన వట్టాలు వాటిని ఇాననసభలో తిరగదోయుతున్న సమయంలో కూడా ఈ సమస్యపై ఎవరూ పెద్దగా చర్చించినట్లులేదు. అందుకు ఈనాం దార్లమీగాని, ఈనాం రైతులమీగాని వేదం వంచించినట్లుకాదు. ఈ మూలు వాగుల నీరు ఈనాములలంక వద్ద నిలబడి, అవరోధం ఏర్పడుతుంది. అక్కడ ప్రాణెన్ విద్యాధానికై నూరేళ్ళ క్రితం ఆర్డర్ కాటన్‌నిపుణులచేత దిజైన్లు చేయించారు ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించాడు. అనేక ప్రదేశాలు వెళ్ళినప్పుడు అక్కడ అక్కడ జనం

వస్తురూపంలో వేతనాల పథకానికిస్వస్తి?

పారిశ్రామిక శాంతి కమిటీ నిర్ణయాల సారాంశం

న్యూఢిల్లీ, నవంబరు 14

300 మంది, ఆ ప్రపంచ్యాల్లో కార్మికులున్న అన్ని పారిశ్రామికసంస్థలలోనూ చొక్కాదాన్యం దుకాణాల ఏర్పాటును నిర్బంధం చేపట్టడంకు కార్మికమంత్రిత్వశాఖ త్వరలో ఒకబిల్లు పవేశ పెట్టబోతుంది, పారిశ్రామిక శాంతిస్థాపనా సంఘం విన్నటి సమావేశంలో నిర్ణయిస్తూ చేసింది.

సమావేశానికి కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. వస్తురూపంలో వేతనాల చెల్లింపుకోసం వేరే చట్టం చేయనవసరమేమీ లేదని కమిటీ భావించింది. అయితే ఆ పథకాన్నికూడా చొక్కదుకాణాలను నిర్బంధం చేసే బిల్లులోనే చేర్చాలి అని నిర్ణయించింది.

డాక్టర్ కె.ఎల్. రావుగారిచే ఆయుర్వేద గ్రంథావిష్కరణ

విజయవాడ, నవంబరు 14

కేంద్ర జలవిద్య

రేడియో

మంగళవారం, నవంబరు 17
శక 1886 ★ కార్తీక 26

విజయవాడ
357.1 మీ (840 కి.హె.)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 తత్వరంగం: 7-30 వీరాభిమన్యు: 8-00 అం. వా: 8-15 ప్రాంతీయ: 8-30 ఎస్. పి. బి. బృందం భాగవతులు: 8-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 వాద్యసంగీతం: 11-45 హైదరాబాదీ: 12-15 వార్తలు-వ్యాఖ్యానం: 12-30 హైదరాబాదీ: 1-00 స్త్రీల కార్యక్రమం: 1-30 గానసుధ: 1-40 హిందీ వార్తలు: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాంతీయ వార్తలు: 6-15 ప్రస్తుతాంశం-హైదరాబాదీ: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తెలుగు వార్తలు: 7-15 గ్రామస్థులకు: 7-30 ఫిల్మ్ సంగీతం: 7-45 హైదరాబాదీ: 8-00 ఎస్. పి. బి. బృందం భాగవతులు: 8-30 భక్తి భజనలు: 8-45 వాద్యసంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లప్రసంగం: 9-25 విరామసంగీతం: 9-30 ఆంగ్లప్రసంగం: 10-00 వయొలిన్: 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్-ఎ
405.4 మీ (740 కి.హె.)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 మ. 8: 8-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 వనితా రంగం: 7-30 ఎస్. పి. బృందంకోతిలు: 7-45 భయార్: 8-0 అం. వా: 8-15 విజయవాడ వలె: 8-30 వి. వలె: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు: 12-15 సుగం సంగీత్: 12-30 కార్మికులకు: పాఠశాల వ్యాయము - కార్మికులకు తీసుకోవలసిన జాగ్రత్తలు- ప్రసంగం: 1-00 వి. రిలే: 1.30 వార్తాగోష్ఠి: వినయ విద్వాంసులు: 1-40 హిం.వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన. సుగం సంగీత్: 2-10 ఉ. వా: 2-20 వయొలిన్: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 హైదరాబాదీ. వలె: 7-00 తె. వా: 7-15 హైదరాబాదీ వలె: 7-30 నగర ప్రముఖ: 7-45 రేడియో వార్తావాహిని: చిత్ర నవీనత: 7-50 పీడకలలు: 8-30 హిందీ ప్రసంగం: 8-45 ఈ మానవుడు పాట: 8-50 విరామ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 విజయవాడ వలె: 10-00 భయార్: 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్-బి

కడప
285.1 మీ (1130 కి.హె.)

విశాఖపట్నం
322.6 మీ (930 కి.హె.)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కి.హె.)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హైదరాబాదీ వలె: 7-45 సమాప్తి:
49.02 మీ (8120 కి.హె.)
8-00 హైదరాబాదీ. ఎ వలె: 9-00 సమాప్తి.
42.02 మీ (7140 కి.హె.)

మధ్యాహ్నము: 11-45 హైదరాబాదీ. ఎ వలె: 2.10 వీణ: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హైదరాబాదీ. ఎ వలె: 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 జానపద గేయాలు: 7-45 హైదరాబాదీ. ఎ వలె: 8-00 లయ చిత్రం - లయ విద్వాంసులు: 8-45 హైదరాబాదీ. ఎ వలె: 9-15 విజయవాడ వలె: 9-30 ఆంగ్ల ప్రసంగం: 9-40 సంగీత కామర్యం: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

భారత్-ఫ్రాన్స్ మధ్య ఒక ఎలక్ట్రిక్ రైలులోని రెండు పెట్టెలు పట్టాలు తప్పడం వల్ల పన్నెండుమంది గాయాలు తగిలాయి.

ప్రజా సమస్యల పరిష్కృతికి 17 సం॥ చాలని ప్రభుత్వం!

మండపేట బహిరంగసభలో శ్రీ పెదపాటి విమర్శ

మండపేట, నవంబరు 14

17 సంవత్సరాలుగా పరిపాలన కొనసాగిస్తున్నప్పటికీ ప్రజల సమస్యలను కాంగ్రెస్, ఇంత దీర్ఘకాలంలోనూ పరిష్కరించలేక పోయిందని మండపేట బహిరంగసభలో తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పెదపాటి వెంకట్రాయుగారు ఉద్ఘాటించారు.

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహానభ ఇటీవల మండపేటలో జరిగిన సందర్భంగా ముసునూరి కార్యాలయం ఎదుట బహిరంగసభ జరిగింది. వందలాదిగా ప్యాక్టరీ కార్మికసంఘ కార్యకర్తలు, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులు అయిన శ్రీ సన్నిధి వెంకటరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

ఈ సభలో శ్రీ వెంకట్రాయుగారు మాట్లాడుతూ యిలా అన్నారు:

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చిననాటినుండి 17 సంవత్సరాలుగా కాంగ్రెసు అవిచ్ఛిన్నంగా పరిపాలన సాగిస్తున్నది. ఈ ప్రభుత్వ పాలనలో దేశం పొందిన అభివృద్ధి ఏమిటి? దేశ సంపద నూటికి 40 వంతులు పెరిగిందని ప్రభుత్వపు లెక్కలను బట్టి తెలుస్తోంది. ఈ పెరుగుదల మూలకంగా సామాన్య ప్రజల జీవితంలో ఏమైనా అభివృద్ధి కనిపించుచున్నదా? లేదు. సామాన్య ప్రజల జీవితంలో అభివృద్ధిమాట అటుంచి వారి బ్రతుకుదుర్భరమైపోయింది. నేడు దేశంలో ఆహారసమస్య విషమ రూపం దాల్చింది. నిత్య జీవితావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయినవి. వంటలు నమృద్ధిగావుండే మన జిల్లాల్లోనే ధరలు మండిపోవుచున్నవి. నిర్ణయించిన రేటుకయినా దిపోల ద్వారా ప్రభుత్వం బియ్యం సరిగా అందజేయలేకపోవుచున్నది. బియ్యం కొరకు రాష్ట్రమంత్రిలో దిపోలవద్ద మరుచెందరో స్త్రీలు, పిల్లలు వందలకొలదీ క్యూలలో నిలబడి వచ్చున్న బాధలను నేను స్వయంగాచూశాను.

దేశంలో ఆహార సమస్యను పరిష్కరించుటకు ఈ ప్రభుత్వానికి 17 సంవత్సరాల కాలంకూడా సరిపోలేదా?

ఈ ప్రభుత్వ హయాంలో వస్త్రులు విపరీతంగా పెరిగిపోయినవి. లంచగొండితనం, అవినీతి పెచ్చరిల్లిపోయాయి. ఈ అవినీతి సామాన్య స్థాయిలోనేగాదు; మనకు కనుపించేది ప్రభుత్వాలను నడుపుచున్న మంత్రులు, ముఖ్యమంత్రులేకాదు; ఆర్థికమార్గనులు, అవినీతికర వ్యవహారాలను గూర్చి పత్రికలు నిత్యమూ వార్తలు ప్రచురించుచున్నవి. పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ కుటుంబం, కాశ్మీరు ముఖ్యమంత్రి గులాం మహ్మద్ బక్షీ, ఒరిస్సా ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌లు, వారి బంధువులు కోట్ల కొలది ప్రజల డబ్బును కాజేశారు. ఈ అవినీతిని ప్రభుత్వం అరికట్టలేకపోయింది.

నేను ముందే మనవి చేసినట్లు మన దేశ సంపద మూటికి 40 పాళ్ళు పెరిగిన మాట నిజమే అని ఆ సంపద సామాన్యులకు దక్కుతున్నదా లేదు అనే విషయమూ విజయవాడ, మరి ఈ సంపద ఎవరి జేబులలోకి పోయింది? ప్రాతంత్ర్యం వచ్చేనాటికి కాశా విద్లాల ఆస్తులు 80 కోట్లు ఈ నాడు వారి ఆస్తి రు. 600 కోట్లు. ఇవ్వడు సులభంగా ఆర్థరంగవటం లేదా? ఈ ప్రభుత్వ హయాంలో ప్రజలచే వృద్ధిందబడిన సంపద ఈవిధంగా జేబులు నింపుకొనుటకు ఉపయోగపడిందని. ప్రజల సమస్యలను పరిష్కరించుటకు ఈ ప్రభుత్వానికి 17 సంవత్సరాలు వ్యవధి సరిపోలేదట! దేశంలో అధికారంలో యున్న వారు కోట్ల రూపాయిలు అక్రమంగా ఆర్జించుటకు సమయం సరిపోయింది. కోటీశ్వరులు ఎన్నో కోట్లకు కొద్దిరూపాయల ప్రజల నుండి దోచుకొనుటకు సమయం సరిపోయింది. ప్రజలైన రైతులపైన అధికాధికంగా వస్త్రులు పెంచుటకు సమయం సరిపోయింది, దీనికి కారణం ఏమిటి? ఈ ప్రభుత్వం పెట్టుబడిదారుల నాయకత్వంలో నడుస్తున్నది. అందుచేత వారికి లాభాలు చేకూర్చి పెడుతోంది. తూస్యములకు రవ వంతులకు లాభాలు చేకూర్చి పెడుతుంది.

కాంగ్రెసు ప్రభుత్వం అవలంబించుచున్న ప్రభావశీలక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ దేశవ్యాపితంగా పెద్ద పెద్ద ప్రజాపోరాటాలకు నడుపుచున్నదని మీకు తెలుసును. గత సంవత్సరం పెట్టెంబరు నెలలో మహావిష్ణావన కృతంపై ధిల్లీయాత్ర నడిపాం. కొన్ని కోర్కెలు సాధించాం. రైతులపై విధించిన అదనపు శిస్తురద్దుచేయాలని ఆంధ్రలో పెద్ద సత్యాగ్రహోద్యమం నడపబడింది. ఆహారసమస్యపైసత్యాగ్రహోద్యమునిడిపాం. ప్రజలకు సంబంధించిన కోర్కెలపై పాద యాత్ర, పార్టీ మరింత పెద్దఎత్తున ప్రజాసమీకరణ చేయుటకూ ఉద్యుక్తులు నడుపుటకూ సన్నద్ధం కావాలని కాపించుచున్నాము. వాటికి ప్రజలు తోడ్పడాలని, చేయూత నివ్వాలని కోరుచున్నాము."

అనంతరం స్థానికకానసభ్యుడు, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ సుందర్ల వనరామమన్నగారు ఉపన్యసించారు.

సభానంతరం వసలపూడివారిచే 'శకుల' అను పాంఘికనాటకం ప్రదర్శించబడింది.

(ని. వి.)

దక్షిణ రొడీషియా నాయకుల నిర్బంధం
కీన్యా మంత్రి విమర్శ

నైరోబీ, నవంబరు 13

దక్షిణ రొడీషియా నాయకులు జోష్వా ఎన్ కోమో, తదితరులను వెంటనే విడుదల చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ, దక్షిణ రొడీషియాలోని శ్వేత ప్రభుత్వం వారిని అక్రమంగా యింకా నిర్బంధంలో వుంచినదని, దానినిబట్టే బ్రిటిష్ న్యాయాధిపత్యం విజృంభణం వెల్లడవుతున్నదని కీన్యా న్యాయాధిపతి మంత్రి టాబ్ ఎంబో మా నేడు విమర్శించారు.

నియంతృత్వానికి వ్యతిరేకంగా పాక్ ప్రజల అపూర్వచైతన్యం
తూర్పు పాకిస్తాన్ మాజీ గవర్నరు ప్రకటన

ఢాకా, నవంబరు 13

పాకిస్తాన్‌లో ప్రస్తుతనియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అపూర్వ ప్రజాచైతన్యం పెల్లుబుకు తున్నదని బహిరంగసభలో తూర్పు పాకిస్తాన్ మాజీ గవర్నరు ఆజామ్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత ఎన్నికలు అయూబ్ అవినీతి పాలనను అంతమొందించగలవని తాను విశ్వసిస్తున్నట్లుకూడా ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతిపక్షాల మధ్య బహిరంగ దేశంలో ప్రజాస్వామిక జీవిత విధానాన్ని స్థాపింపజేయాలనే నూతన ఆశను ప్రజానీకంలో రేకెత్తించిందని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్ ఎన్నికల ప్రారంభమై నేటికి మూడురోజులైంది. ఇంతవరకూ పలితాలు ప్రకటించిన 10 వేల మంది ఎలక్టోరల్ కాలేజీ సభ్యులలో నూటికి 90 మంది తమ వక్షంచారని బహిరంగ ప్రకటించింది. ఇది కేవలం ఊహాగానమేనని ప్రభుత్వపక్ష ప్రతినిధి అంటున్నారు.

తూర్పు పాకిస్తాన్ జూట్ కార్మిక సమ్మె విరమణ
నాలుగు వారాల అనంతరం ఒప్పందం

ఢాకా, నవంబరు 13

గత నాలుగు వారాలుగా పాకిస్తాన్‌లోని తూర్పు పాకిస్తాన్‌లోని బొంగి ప్రాంతపు జూట్ కార్మిక సమ్మె విస్తరించబడింది.

సమ్మె సందర్భంలో వసంతంనుండి తినివేసిన కార్మికులలో హెచ్చుమందిని తిరిగి తీసుకోవడానికి యజమానులు అంగీకరించారు.

ఈ సమ్మెలో 8 వేలమందికిపైగా కార్మికులు పాల్గొన్నారు.

తిరువనంతపురంలో 2 వేలమంది ఉద్యోగుల ప్రదర్శన

తిరువనంతపురం, నవంబరు 13

ఆహార కొరత, అధిక ధరలకు నిరసన తెలుపుతూ తిరువనంతపురంలో నేడు 2 వేలమంది బ్యాంక్, తంతి-తపాలా, ఇన్సూరెన్స్ కార్పొరేషన్, యూనివర్సిటీ, కాన్‌గజెటెడ్ ఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

ఆహార ధాన్యాల బోర్డు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, బ్యాంకులను జాతీయం చేయాలని వారు డిమాండు చేశారు.

అనంతరం బహిరంగసభ జరిగింది.

వారానికి 5 కిలోల బియ్యంకోసం కొచ్చిన్ రేవు కార్మికుల సమ్మె

ఎర్నాకులం, నవంబరు 14

రేవు కార్మికులకు ఒక్కొక్కరికి వారానికి అయిదు కిలోల బియ్యం సరఫరా చేయాలని కోరుతూ 2400 మంది రేవు కార్మికులు ఈనెల 17 వ తేదీ నుంచి సమ్మె ప్రారంభించారు.

ఈ సమ్మెవల్ల ఈ రేవులో ఆహార పదార్థాల దిగుమతికి ఎలాంటి ఆటంకం కలగచేయ బోమని రేవు కార్మికుల సంఘాధ్యక్షులు శ్రీ టి. ఏ. ఎస్. మీనన్ స్పష్టంగా వివరించారు.

ఈ కార్మికులలో హెచ్చుమంది వందాయతీ ప్రాంతాలలో నివసిస్తున్నారని, గ్రామీణ ప్రాంతంలో యిచ్చే స్వల్పరేషన్ కాలనుండి ఈ సమ్మె తలపెట్టవలసి వచ్చిందని ఆయన వివరించారు.

లండన్‌లో చావన్ చర్చలు వాయిదా

లండన్, నవంబరు 13

భారత రక్షణ అవసరాలపై ఉభయదేశాల మంత్రుల మధ్య నేడు జరగవలసిన చర్చలు వచ్చే వారానికి వాయిదా వడ్డాయి.

భారత రక్షణమంత్రి చావన్ నేడు బ్రిటిష్ ప్రధాని విల్సన్‌ను కలుసుకొని, ముచ్చటించారు.

సరిహద్దులలో సిరియా - ఇజ్రాయిల్ సంఘర్షణ:

భద్రతా సంఘానికి సిరియా ఫిర్యాదు

లండన్, నవంబరు 14

సిరియా, ఇజ్రాయిల్ దేశాలకు చెందిన జెట్ ఫైటర్లు నేడు రెండు దేశాల సరిహద్దు మీద పర్యటించాయి. ఉభయపక్షాలూ కూడా ప్రత్యర్థులను నవ్వవరదినట్లు ప్రకటిస్తున్నాయి.

ఈ సంఘర్షణలో ఇజ్రాయిల్‌కు చెందిన మిరేజ్ జెట్ ఫైటర్ దెబ్బతిని తగులబడిపోయిందని సిరియన్ పైలట్లు ప్రకటించారు.

"మాదిగా దెబ్బతిని అది ఆకాశంలోనే పేలిపోయింది," అన్నారు.

సిరియా విమానాల్ని తిరిగి వచ్చాయి అన్నారు.

బెరూనలెంలో ఇజ్రాయిల్ అధికారి తమ విమానాల్ని తిరిగి వచ్చాయనీ, ఘర్షణలో ఒక సిరియన్ జెట్ ఫైటర్ దెబ్బతిన్నదనీ అన్నారు.

నిన్న సరిహద్దులో ఉభయపక్షాలూ విమానాలూ, టాంకులూ, ఫిరంగులతో మోహరించాయి.

సిరియన్ పైన్య దళాలమీదా, ఆర బ్బు గ్రామాలమీద ఇజ్రాయిల్ సేన భారీఫిరంగుల నుపయోగించిందని సిరియన్లు, ఉత్తర ఇజ్రాయిల్‌లో దాన్ గ్రామంమీద సిరియన్లు కాల్పులు జరిపి, నష్టపరిచారనీ ఇజ్రాయిలు ఐరాస పర్యవేక్షకులకు ఫిర్యాదు చేశారు, వారు పరిశీలన జరుపుతున్నారు.

నిన్నటి మధ్యాహ్నం ఆయుధాలు సిరియన్లు ప్రయోగించారనీ, 28 మంది గాయపడ్డారనీ సిరియన్ సైన్యోద్యోగి ఒకరు చెప్పారు.

ఒక ఇజ్రాయిల్ మేజరు, ఒక కార్పొరల్, ఒక పైనికుడు మరణించారనీ, తొమ్మిది మంది గాయపడ్డారనీ, వారిలో ఆయిదుగురి స్థితి ప్రమాదంగా వున్నదనీ ఇజ్రాయిల్ అధికార్లు తెలిపారు.

'ఇంక సహించేది లేదు'

డమాస్కస్‌నుంచి సిరియా విదేశాంగమంత్రి డా. హస్సన్ మురాపెద్ ప్రెస్, ఆమెరికా, ఫ్రెంచి, బ్రిటన్, ఆరబ్‌దేశాల రాయబారులను రప్పించి ఇజ్రాయిల్ తరచు చేస్తున్న దుశ్చర్యలయెడ సిరియా దృక్పథాన్ని వివరించి నట్లు తెలుస్తూ-ది. భద్రతా సంఘానికి సిరియా పెంటనే ఫిర్యాదు చేస్తున్న దన్నారు.

డమాస్కస్ రేడియో వ్యాఖ్యాత ఈ ఘర్షణల మీద వ్యాఖ్యానం చేస్తూ "ఇక ముందు సిరియా దుశ్చ్రమణను తిప్పికొట్టడంతోనే ఆగదు, గట్టి పాఠం ఇజ్రాయిలుకు చెప్తుంది" అన్నారు.

భద్రతా సంఘానికి సిరియా ఫిర్యాదు.

ఐ రా స, నవంబరు 14

సిరియామీద "ఇజ్రాయిలు ఇటీవల జరపిన దుశ్చ్రమణను వరిశీలించుటకై భద్రతాసంఘం అత్యవసర సమావేశం జరపాల"ని సిరియా కోరింది.

ఈనెల భద్రతా సంఘానికి ఆధ్యక్ష బాధ్యత స్వీకరిస్తున్న, ఆయనకు సిరియా రాయబారి రాజక్ సాహా ఆ ఫిర్యాదు నందజేశారు.

సమావేశపు తేదీని నిర్ణయించే బాధ్యత సంప్రదింపులు సాగుతున్నాయని ఐ రా స ప్రతికా సమాచార శాఖాధికారి ప్రకటించారు.

'నిరాయుధీకరణలో చైనా చేరవలసిందే'
డిన్‌రన్స్ ప్రకటన

న్యూయార్క్, నవంబరు 13

ప్రపంచ వరిస్థితి విరాయుధీకరణ కార్యక్రమంలో చైనాకూడా చేరవలసి వుంటుందని, అయితే ఈ సమస్యపై పెంటనే చర్చకు రావలేదని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ హెలిసిన్ గోష్ఠిలో మాట్లాడుతూ అభిప్రాయం వ్యక్తం చేశారు.

చిలిపోయిన కామ్రేడ్సును తిరిగి పార్టీలోకి తెచ్చేక్రుషి
శ్రీకాకుళం తాలూకాలో ప్రయత్న సాఫల్యం

జోరూరు, నవంబరు 12

శ్రీకాకుళంజిల్లా పాతపట్నం తాలూకాలో భామిని, బుర్జోల, గురండి, సింకరతోడు, యాతంగూడ కమ్యూనిస్టుకాలం సమావేశాలు ఇటీవల జరిగాయి. ఈ కాలా సమావేశాలలో కొన్నిటికి జిల్లాసమితి కార్యదర్శి శ్రీ వి. ఎస్. ప్రసాద్, తాలూకా సమితి కార్యదర్శి శ్రీ జీరి అన్నయ్యరెడ్డి. కార్యవర్గసభ్యులు శ్రీ పొట్నూరు తవుడుగార్లు, మరికొన్నింటికి శ్రీ జీరి అన్నయ్య రెడ్డి, పొట్నూరు తవుడుగార్లు హాజరైనారు. వారు పార్టీ కార్యక్రమం, రాజకీయ పరిస్థితులుగురించి ఆయా కాలంలో వివరించారు.

ఈ కాలంలన్నీ గతములో పోటీపార్టీవారితో చేరినవి. వారికి పార్టీ కార్యక్రమము చెప్పక, కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుకు తోకయిపోయిందనీ, నాయకులు చెడిపోయారని పోటీ పార్టీ నాయకులు కొందరు చెప్పుచేత వీరు ఆటచేరడం జరిగింది.

తాలూకా మహానభ తాడువల్లి గ్రామంలో జరుగుట, మొత్తం తాలూకానుండి 82 పార్టీ సభ్యులు 42 కాలనుండి ప్రతినిధులుగాహాజరగుట పోటీపార్టీ నాయకులకు కొంధరికి,కెడులు ప్రాకినట్లయింది. గ్రామాల్లో పార్టీ నాయకుల మీద వ్యక్తిగత దుష్ప్రచారానికి దిగి, కొందరు గ్రామస్థులకు పార్టీ కాపీడ్సు వెళ్తే భోజనాలు కూడ పెట్టవద్దని కటువు పెట్టే స్థితికి దిగజారిపోయాడు వారు.

కాని పార్టీ నాయకులు వెళ్తే యీ గ్రామాలలో పార్టీ సభ్యులు, పానుటూపిసపులేకాక, గ్రామంలో పార్టీ పెనుకవుండే సామాన్యులైతు, కూలిలు కూడ వచ్చి వారి దివాళాకోరు విధానాలతో తెగతెంపులు చేసుకో నిశ్చయించుకొని తిరిగి పార్టీలోకి వస్తూయున్నారు.

ఈ గ్రామాలన్ని బంజరు పోరాటాలు నడుస్తూయున్న గ్రామాలు. పార్టీకి, ప్రజా పోరాటాలకి జీవంపోసే వర్గాలున్న గ్రామాలు. ఇక్కడ ఐక్యతని గోసీనరనండా మొదలైన భూస్వాములు, వారి ప్రతినిధులూ విశ్వాసాలు అనేక విధముల బెదరించి, అదరించి పార్టీని, ప్రజాసీకాన్ని దెబ్బకొట్టాలనే ప్రయత్నించుతూయున్నారు. పేదలు దున్నుకుంటుండే బంజరు భూములమీద నుండే సన్యాసులు జబర్దస్తీగా కోయించి పేస్తామని వీరు బెదరించుతూయున్నారు. ఈ వరిస్థితుల్లో పార్టీని చీలదీసి బలహీనపర్చే కొందరి ప్రయత్నాలను యిక్కడికిప్రజలు, పార్టీ సభ్యులూ ఆనహ్యించుకుంటున్నారు.

భూస్వాములకూ, వారి కాడిదార్లకూ వ్యతిరేకంగా, పేద ప్రజాసీకానికి అండగా విలువడి ఐక్యంగా పోరాడాలనే దృఢ దీక్షను యీ ప్రాంత కార్యకర్తలు యీ సమావేశంలో వెల్లడించినారు.

నవంబరు 16 నుండి కేరళలో పోటీపార్టీ ఆందోళన

కాలికట్, నవంబరు 13

ప్రజలకు ఆహారాన్ని ప్రభుత్వం అందించేందుకై నవంబరు 16 నుండి పోటీపార్టీ శేరళలో ఆందోళనజరపటానికి నిర్ణయించిందని శ్రీ ఏ. కె. గోపాలన్ నేడిక్కడ అన్నారు.

నేడిక్కడ ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజలకు ప్రభుత్వం ఆహారాన్ని అందించలేనిపో వరిస్థితిచేయిదాటిపోయే ప్రమాదమున్నదని హెచ్చరించారు.

అర్జెంటైనాప్రభుత్వం గుండెదడ
పెరాన్ తిరిగి వస్తున్నాడన్న వార్తపై

బ్యూనోవరుస్, నవంబరు 13

అర్జెంటైన మాజీ నియంత జువాన్ పెరాన్ తిరిగి స్వదేశంలో కాలిడబోతున్నాడనగానే, అర్జెంటైన ప్రభుత్వ వర్గాలలో గుండెదడ ప్రారంభమైన మానవటం కానవస్తున్నాయి.

పెరాన్ అర్జంటీనాలో ప్రవేశించాడన్న వదంతి వినగానే అర్జంటీనా మంత్రివర్గం అర్ధరాత్రివేళకూడా విడిగా సమావేశమై మంతనాలు సాగించింది.

48 మంది ప్రతినిధులనుకూడా సమితి ఎన్నుకొంది.

పోటీపార్టీవారి నినాదం

ఎర్నాకులం, నవంబరు 12

శేరళలోని సమాజతాలందరికీ తలకు రోజుకు 12 ఔన్సుల బియ్యం, 4 ఔన్సుల గోధుమలు ఇవ్వాలనీ, అది జరగకపోతే నవంబరు 16 వ తేదీ నుంచి రాష్ట్రంలోవి ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెటింగు నడపాలనీ, శేరళ రాష్ట్ర పోటీ కమ్యూనిస్టుపార్టీ కమిటీ ఆలోచిస్తూంది.

నిన్న జరిగిన జిల్లాపార్టీ యూనిట్ల ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు.

ప్రస్తుత ఆహార సంక్షోభం వలితంగా 1943 లో బెంగాల్‌ను కబళించినంత భయానక లోని ఒక పెద్ద వస్త్రవ్యాపారి ఇంటి పై ఏ, దంపారన్‌జిల్లా ధనవతియారాలోని ఒక వందదార మిప్లపైన, ఆదాయం వస్తు అధికారుల ఆకస్మికంగా దాడులు జరిపి కొంత దొంగ సొమ్మును పట్టుకున్నారని ఇక్కడ అధికార వరాలు వెల్లడించాయి. పట్టుకున్న సొమ్ము ఎంతయిందీ వివరాలు తెలపలేదు.

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం
ఆంధ్రప్రదేశ్ మహాసభ కాకినాడలో జరపాలని నిర్ణయం

విజయవాడ, నవంబరు 14

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్షిక మహాసభను జనవరి మొదటి వారంలో కాకినాడలో జరపాలని ఇటీవల ఇక్కడ సమావేశమైన ప్రదేశ్ కార్యవర్గం నిర్ణయించింది.

కొత్తగా నభ్యత్వం చేర్పించిన స్థానిక శాఖలు సభ్యులిస్తును. అనుబంధ రుసుమును డిసెంబరు 15 వ తేదీలోగా విజయవాడలోని కార్యాలయానికి అందజేయాలనీ, మహానభకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలోనే ప్రకటించబడతాయని కార్యదర్శి తెలియజేస్తున్నారు.

విజయవాడలో మహిళా దినోత్సవం

విజయవాడ, నవంబరు 14

విజయవాడ మహిళా మండలి ఆధ్వరణలో నవంబరు 11 వ తేదీన మహిళల దినోత్సవం శ్రీమతి ఎ. ఉమామహేశ్వరమ్మగారి అధ్యక్షతన జరిగింది. మాంటిసోరీ స్కూలయిల్లలు. పిల్లవాంఛ్రడు'సహకారం'పై వక్తృత్వపోటీల్లో పాల్గొన్నారు. సహకారం గురించి ఉత్తమంగా మాటలాడిన యీ దిగువ నుదహరించిన పిల్లలకు శ్రీమతి ఎ. ఉమామహేశ్వరమ్మ గారిచే బహుమతులు యివ్వబడినవి.

కుమారి యస్. ఆదిశేషు - ప్రథమ బహుమతినీ, కుమారి కె. అన్న పూర్ణ ని, ద్వితీయబహుమతినీ, కుమారి యమ్.నరసింహి, తృతీయ బహుమతినీ పొందారు. మాంటిసోరీ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి. కోదేశ్వరమ్మగారు 'సహకారం' గురించి ఉపన్యసించారు.

మహిళా సంక్షేమమునకు పాటుబడిన శ్రీమతి కె. అప్పమాంబగారి మరణమునకు సంతాప సూచనగా రెండు నిమిషములు మౌనము వహించి శ్రద్ధాంజలి ఘటించిన తర్వాత సభ ముగింపు అయింది.

గూడూరులో కిలో బియ్యం, 87 పైసలు

గూడూరు, నవంబరు 14

నెల్లూరుజిల్లా గూడూరులో రైతు వెన్ను పొందిన బియ్యం చిల్లర వ్యాపారస్తులు ప్రభుత్వం నిర్ణయించిన మొలగొలుకుల ధర కిలో 79 పైసలు కాగా మరికొబియ్యమే 87 పైసలు వంతున అమ్ముతున్నారు. ఈమధ్య బియ్యం వెంటనే వంటచేయటానికి యోగ్యం కానందున దంపించి వండుకోనవసిన వస్తున్నది. అలా దంపిస్తే కిలో బియ్యం 100 పైసలు గిట్టుతుంది. స్థానిక గోపాలకృష్ణ రైస్ మిల్లువాడు 79 పైసల లెక్కన చిల్లరగా రోజూ పది బస్తాలు అమ్ముతూ వస్తుండినందున 4, 6 వార్డు ప్రజలకు కొంత అందుబాటులో యుండింది. రైతెన్ను పొందిన చిల్లర వ్యాపారస్తులు ప్రభోమోగాకర మయిన విధానాన్ని సహించలేక టి. ఎస్. ఓ. కు ఆర్జీలు పంపిందడంతో గోపాలకృష్ణా రైస్ మిల్లు వారిని చిల్లరగా విక్రయించరాదని తెలుస్తూంది. హెచ్చరణలకు స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

(వి. వి.)

విజయనగరంలో కిలో బియ్యం వెల రు. 1-12 పైసలు

విజయనగరం, నవంబరు 12

విజయనగరంలో బియ్యం ధరలు ప్రతి రోజూ పెరుగుతూనే వున్నవి. ఈ రోజున కిలో రు. 1-12 పైసలు అమ్ముతున్నారు. ఈ ధరలు తగ్గే అవకాశం కానరాలేదు.

టి. యస్. ఓ. కు వచ్చిన 1400 బియ్యం బస్తాలు ఉద్యోగులకు యితర వర్గాల వారికిమాత్రం యిస్తున్నాడు. సామాన్యులకు మాత్రం అమ్మడంలేదు. అధికారులు ఏమీ పట్టించుకోవడం లేదు.

ఈ వరిస్థితి యిదేవిధంగా కొనసాగేయెడల శ్రీకాకుళం జిల్లాలోకి దొంగబియ్యం ధారాళంగా వెళ్ళే అవకాశం వుంది.

(వి. వి.)

కత్తి నేరాలకు వర్తకులకు జరిమానాలు

విజయనగరం, నవంబరు 14

విజయనగరం అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ కె. వర్సింహారావుగారు ఈనెల 11 వ తేదీన ఆహారకల్తీ నిరోధక చట్టం క్రింద కొందరు వర్తకులకు జరిమానాలు విధించారు.

శ్రీ బుర్రా చిన వెంకట చిదంబరస్వామికి (మినపవప్పు) కల్తీకి రు 100 లు.

శ్రీ బి దాడు అప్పారావు(కందిపప్పు) రు 75

శ్రీ మంచుపిల్లి రాములు (పాలు)రు 50 లు.

శ్రీ కాకిరాల సూరిబాబు(పాలు) రు 60 లు.

శ్రీ జరుగుల సత్యారావు(పాలు)రు 120లు.

హెల్త్ ఆఫీసరు డాక్టర్ పి. వి. ప్రసాద్, కానిస్టేబుల్ యిన స్పెక్టరు శ్రీ రాజగోపాల్లు యీ కేసు లను పట్టుకున్నారు.

(వి. వి.)

భారత-పాక్ హోమ్ మంత్రుల చర్చలు వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 14

ఇండియా-పాకిస్తాన్ హోంమంత్రుల సమావేశం ఇదివరకు అనుకొన్నట్లు ఈ నెల 28 న జరగదని తెలుస్తూంది.

పాకిస్తాన్ ప్రభుత్వం కోరికపైనే సభ వాయిదా పడుతున్నట్లు తెలుస్తూంది.

చైనాతో సరిహద్దు విషయమై సర్దుబాటు
వైఖరికి అవకాశం

ప్రధాని సూచన

న్యూఢిల్లీ, నవంబరు 14

దేశ సరిహద్దులను ప్రశ్నించని పక్షంలో భారత చైనా సరిహద్దు విషయంలో కొంత సర్దుబాటు చేసుకునేందుకు భారతదేశం వ్యతిరేకం కాదని శ్రీ శాస్త్రి సూచించినట్టు తెలుస్తున్నది.

మన సరిహద్దుల సర్వం సహాధికారాన్ని ప్రశ్నించరాదు. అయితే కొంత సర్దుబాటు చేసుకోవటం సాధ్యమే" అని శ్రీ శాస్త్రి అన్నట్లు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

చైనా ఆణుబాంబును ప్రేల్చడం